ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 04, డిసెంబర్ 2022 16 పేజీలు



# 21న ఖమ్మంలో టీడీపీ బహిరంగ సభ

**-హాజరుకానున్న చంద్రబాబు**

ప్రభాతవార్త, ఖమ్మం :
ఈ నెల 21న మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. సభ ఏర్పాట్లకై ఇప్పటికే అనుమతులు తీసుకున్న తెలంగాణ టీడీపీ నేతలు

2లో...

# ఎట్టకేలకు ఎన్నికలకు.. సై

**కొత్తగూడెం, ప్రభాతవార్త : సింగరేణి సంస్థలో మూడు నెలల కాలంలో గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర కార్మిక శాఖ నుంచి సింగరేణి యాజమాన్యంకు లేఖలు అందాయి. ఈ మేరకు నవంబర్ 29వ తేదీన కేంద్ర కార్మిక శాఖ అధికారులు పంపించిన లేఖ అందినట్లు యాజమాన్యం ధ్రువీకరించింది. ఈ మేరకు ఈ నెల 5వ తేదీన కార్మిక సంఘాలతో సింగరేణి యాజమాన్యం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది..**

సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న టిబిజికెఎస్‌తోపాటు ఐదు కేంద్ర కార్మిక సంఘాలు, రెండు విప్లవ కార్మిక సంఘాలు, మరే కార్మిక సంఘం ఉనికిలో ఉన్న సంఘాలకు ఆహ్వానం పంపింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడానికి యాజమాన్యం సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం మరో రెండు నెలలో పూర్తిగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తారు. మొత్తం మీద ఎన్నికల సైరన్ ఊహించని విధంగా మోగినట్లయింది.

సింగరేణి కాలరీస్ సంస్థలో ఎన్నికలు ఎప్పుడు






2వ పేజీలో...



2 లో..

## పేటలో మెగా రైతు బజార్‌కి

# సన్నాహాలు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ ప్రజల సౌకర్యార్థం పట్టణంలో అధునాతన మెగా రైతుబజార్ అందుబాటులోకి రానున్నది. సీనియర్ రాజకీయ నాయకులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జూపల్లి.రమేష్, మండలా ధ్యక్షులు జల్లిపల్లి.శ్రీరామమూర్తిల ఆకాంక్ష మేరకు ఉపసర్పంచ్ బలుమూరి కేదార్‌నాథ్ ఈ మహత్కా ర్యానికి త్వరలో ఓ రూపం కల్పించబోతు న్నారు. రింగ్‌రోడ్ సెంటర్‌లోని పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణ ఇందుకు వేదిక కాబోతున్నది. హరితహారం ప్రత్యేక అధికారిణి కొత్తగూడెం ఆర్‌డిఓ స్వర్ణలత.., ఇప్పటికే పాలనాపర అనుమతుల కోసం ఫైళ్లు రూపొందించారు. పంచాయతీ పాలకమండలి తీర్మానం మేరకు ఈ సుసంకల్పం పురుడుపోసుకున్నది.

**పాత ఆసుపత్రి ఆవరణలో ఆధునిక హంగులు**

**ఇప్పుడున్న సంత మార్కెట్‌లో గోదాములు**

## నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఐదుగురు మిలీషియా సభ్యుల అరెస్టు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్**



16లో...



2లో...

## పీవీకే 5 బొగ్గుగనిలో

# కూలిన సైడ్‌వాల్

**- ఇద్దరు కార్మికులకు గాయాలు**
**- రక్షణ చర్యలు ఏవి.?**
**- వరుస ప్రమాదాలతో భయాందోళన చెందుతున్న కార్మికులు**

కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:
దేశానికి విద్యుత్ వెలుగులు అందించేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి భూమి

# ఆత్మవిశ్వాసమే ఆయుధం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**



16లో...

# ఎట్టకేలకు ఎన్నికలకు సై

**(మొదటి పేజీ తరువాయి..)**

జరుగుతాయన్న విషయంలో కార్మిక సంఘాలు ఎదురు చూస్తున్నారు. గుర్తింపు కాలపరిమితి దాటి కూడా రెండు సంవత్సరాల కాలం దాటడంతో కార్మిక సంఘాలు మాత్రమే కాదు కార్మికులు కూడా ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2017 అక్టోబర్ 16న సింగరేణి కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) వివిధ డివిజన్లతోపాటు సింగరేణిలో ఓవర్ ఆల్‌గా విజయం సాధించి గుర్తింపు యూనియన్‌గా గెలుపొందారు. గెలుపొందిన తర్వాత కేంద్ర కార్మిక విభాగం అధికారుల నుంచి గుర్తింపు పొందిన సంఘం కాలపరిమితి రెండు సంవత్సరాలుగా నిర్ణయించినట్లు ఒక లేఖ పంపించారు. ఆ లేఖకు స్పందించిన టిబిజికెఎస్ యూనియన్ దాదాపు ఆరు నెలల తర్వాత గుర్తింపు సంఘంగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత రెండు సంవత్సరాలకు కాలపరిమితి దాటిందన్న కార్మిక శాఖ అధికారులు, జాతీయ కార్మిక సంఘాలు కూడా ఒత్తిడి తెచ్చారు. గెలిచిన టిబిజికెఎస్ కోర్టును ఆశ్రయించారు. అయినా కూడా టిబిజికెఎస్ గెలిచి నాలుగు సంవత్సరాల పాటు గుర్తింపు సంఘంగా కొనసాగింది. ఇప్పటికీ 2017లో జరిగిన టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా కొనసాగుతుంది. దరిమిలా కార్మిక సంఘాలతోపాటు కార్మికులలో కూడా వ్యతిరేకత ఉంది. రెండు సంవత్సరాల తరువాత కోర్టులో వివాదంతోపాటు గడిచిన రెండు, మూడు సంవత్సరాల కాలంగా దేశంలో ప్రబలిన కరోనా లాంటి మహమ్మారి ప్రభావం కూడా ఎన్నికలు జరగకుండా పరిస్థితులు ఏర్పడ్డాయి.

# పేటలో మెగా రైతు బజార్‌కి సన్నాహాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

దశాబ్దాలకాలంగా సంత మార్కెట్ భద్రాచలం రోడ్‌లో సాయిబాబా గుడి ఎదురుగా కొనసాగుతున్న విషయం విదితమే. 1.7ఎకరాల స్థలంలో దీన్ని పాలకమండలి నిర్వహిస్తున్నది. ఐతే ఇక్కడ వినాయోగదారులు..,అలానే వ్యాపారులు..,ఈరెండు వర్గాలకూ అనువైన మౌలికసదుపాయాలు లేవనే విషయం నిర్వివాదాంశం. వర్షం వస్తే ఈ ప్రదేశంలోకి అడుగుపెట్టడమే కనాకష్టం. చిత్తడి చిత్తడి. పైగా ఈ సంతలో తూర్పుభాగంలో ఎప్పుడూ నీరు నిలిచి చూసేందుకే అసహ్యంగా ఉంటుంది. ప్రజలు లోపలికి వెళ్లి ఏవస్తువు కొనాలన్నా..,ఇంక తప్పక చేయడమే. అక్కడే మంసం విక్రయాలు, అక్కడే కూరగాయాలు, ఇతర నిత్యావసర వస్తు విక్రయాలు, ఎదురుగా సాయిబాబా మందిర పవిత్రత ప్రధానం..,రోడ్డుమీద విపరీతమైన ట్రాఫిక్ సమస్య.,,ఇలాంటి ఇబ్బందులనెన్నింటినో ఇన్నాళ్లా ప్రజలు భరిస్తూ వచ్చారు. ప్రతీ బుధవారం ఇక్కడ సంత. అనాదిగా అదేరోజున మండలంలోని కింద గిరిజన గ్రామాలనుంచి పెద్దఎత్తున వినియోగదారులు ఇక్కడికి చేరుకోవడం ఆనవాయితీ. అంతే కాదు 2014లో రాష్ట్రం విడిపోయిన నాటినుంచీ రద్దీ మరింత పెరిగింది. పొరుగున ఉన్న పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు గతంలో తెలంగాణాలోకి ఖమ్మం జిల్లాలోనివి. ఇప్పుడవి ఆం ధ్రాలో కలిశాయి. సహజంగా ఈ ప్రజలంతా సాంప్రదాయంగా ప్రతీదానికీ అశ్వారావుపేట మీదనే ఆధారపడతారు. ఆభారం ఇప్పుడు మరింత పేటమీద పడింది. ఈ మండలాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, పోలవరం నిర్వాసితులు పెద్దఎత్తున ఇక్కడ స్థిరనివాసమేర్పరచుకోవడం, లేదా మార్కెటింగ్ కోసం రావడం..ఇలాంటి కాలమాన మార్పుల ఫలితంగా అశ్వారావుపేట ఇతోధిక అభివృద్ధి సాధిస్తున్నది. ఇంక జీలుగుమిల్లి సంతగి వేరే చెప్పక్కర్లేదు. అక్కడివారికీ ఇదే ఆధారం. ఈ పర్యవసానాలతో ఇప్పుడున్న సంతమార్కెట్ ప్రజల అవసరాలను తీర్చలేకపోతున్నది. దీంతో జూపల్లి రమేష్ వంటి గ్రామ పెద్దలు..,చాలాకాలంగా పరిష్కారమార్గాలకోసం అన్వేషిస్తున్నారు. కాగా పట్టణం నడిబొడ్డున దాదాపు ఐదెకరాల విస్తీర్ణంలోని పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యునిటీ హెల్త్ సెంటర్ల స్థలం ఈ ఆకాంక్షలను తీర్చేందుకు అనువుగా కనిపించింది. ఎందుకంటే ఈ వైద్యశాలలు ఖమ్మం రోడ్‌లోకి వెళ్ళిపోయాయి. అందువల్ల రింగ్‌రోడ్ సెంటర్‌లో ఐదెకరాల విలువైన ప్రదేశాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన మొదలైంది. వెంటనే ఇక్కడ మెగా రైతుబజార్ ఏర్పాటుకి పంచాయతీ సర్పంచ్ అట్టం రమ్య సారధ్యంలో పాలకమండలి తీర్మానం చేసింది. ఈప్రతిపాదనని ఇందాక చెప్పినట్లుగా ఆర్‌డిఓ స్వర్ణలత జిల్లాకలెక్టర్‌కి పంపారు. మండలప్రజాపరిషత్ యజమానిగా ఉన్న ఈ పాత ప్రభుత్వ వైద్యశాలల ఐదెకరాల ప్రదేశం..,అధికారికంగా గ్రామ పంచాయతీకి దఖలుకానున్నది.

**ఆధునిక హంగులతో కొత్త మార్కెట్ : ఉపసర్పంచ్ కేదార్‌నాథ్**

దీనిపై ఉపసర్పంచ్ బలుమూరి కేదార్‌నాథ్ వద్ద ప్రస్తావించగా ఆయన వివరాలందించారు. ప్రస్తుత పాత సంత ద్వారా సాలీనా రూ.3లక్షలకు మించి (వేలంద్వారా) ఆదాయం రావడం లేదని, కరోనా మొదలయ్యాక అదీ లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు నిర్మించతలపెట్టిన కొత్త రైతుబజార్‌లో నిత్యం వ్యాపార కార్యకలాపాలు సాగుతాయని, కూరగాయాలు, మాసం విక్రయాలకు విడివిడిగా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఇతర నిత్యావసర వస్తువుల కోసం కూడా వినియోగదారులు మరో ప్రదేశాలకు వెళ్ళకుండా అన్నీ ఒకేచోట దొరికేలా..,పైగా ఈ మార్కెట్‌లో పచ్చదనం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ నిధులనుంచి ఇందులో అవసరమైన సమస్త మౌలిక సదుపాయాలూ కల్పించడం జరుగుతుందని, పోలీస్ వారికి పట్టుబడ్డ వాహనాల పార్ కింగ్‌కి కూడా ఇందులో కొంత స్థలాన్ని కేటాయించేందుకు పాలకమండలి ప్రతిపాదించిందన్నారు. ఇప్పుడున్న సంత మార్కెట్ లో భవిష్యత్తులో గోదాముల నిర్మాణానికి కూడా ఆలోచనలున్నాయని, రూ.30లక్షల వ్యయంతో అవి పూర్తవుతాయని సాంకేతిక అంచనాలు కూడా సిద్ధమని వెల్లడించారు. పెరుగుతున్న ప్రజా అవసరాలకనుగుణంగా అశ్వారావుపేటలో సమస్త సౌకర్యాలు సమకూర్చుతామని, ప్రభుత్వం దీని అభివృద్ధిని గుర్తించి నగర్‌పంచాయతీగా అప్‌గ్రేడ్ చేయాలని ఆయన కోరారు.

# పీవీకే 5 బొగ్గుగనిలో కూలిన సైడ్‌వాల్

**(మొదటి పేజీ తరువాయి..)**

గర్భంలోకి దిగి చీకటి సూర్యులు బొగ్గును వెలికి తీస్తున్నారు. ప్రకృతికి విరుద్ధంగా భూగర్భంలోకి దిగిన వారు తిరిగి బయటికి సురక్షితంగా వస్తే హమ్మయ్య అనుకుంటారు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అందరూ. రోజురోజుకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కొత్త కొత్త సాంకేతికతను అందిపుచ్చుకున్నా కానీ సింగరేణిలో తరచూ గని ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. అసలు ఏ గనిలో ప్రమాదం జరిగినా కానీ సంస్థ వ్యాప్తంగా ఉన్న కార్మికులంతా భయాందోళన చెందుతున్నారు. సైడ్ వాల్ కూలడం, బొగ్గుపెల్లలు మీద పడటం లాంటివి జరిగి కార్మికులకు కాళ్లు, చేతులు విరగడం, తల పగలడం, తీవ్రంగా గాయపడుతుంటారు. గనిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం ఏమీ పట్టించుకోవడం లేదంటూ ఆరోపిస్తున్నారు. అయితే సంస్థ వ్యాప్తంగా రక్షణ వారోత్సవాల పేరుతో కార్మికులకు, ఉద్యోగులకు అవగాహన కల్పించినా కానీ అధికారులు మాత్రం ప్రమాదం జరగకుండా ఆపడం లేదంటూ చెప్తున్నారు. అయితే సేఫ్టీ అధికారులు మాత్రం ఏం చేస్తున్నాంటు ప్రశ్నిస్తున్నారు.

సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 బొగ్గుగనిలో సైడ్ వాల్ కూలి ఇద్దరు కార్మికులు గాయపడిన ఘటన శనివారం జరిగింది. మొదటి షిఫ్టులో కార్మికులు రోజులాగానే శనివారం ఉదయం విధులకు హాజరై గనిలో పనిలో నిమగ్నమై సైడ్ చిప్పింగ్ తొలగించాల్సి ఉంది. పైకప్పుకు వేసిన పాత రూఫ్ బోల్టులు బయటికి వచ్చి కార్మికులకు అడ్డు రావడంతో కార్మికుల సేఫ్టీ కోసం వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి బిగిస్తున్నారు. ఇదే క్రమంలో 108 లెవల్ వద్ద 21 డీప్‌లో ఉన్న ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ వద్ద పాత రూఫ్ బోల్టులను వెల్డర్ వినోద్, జనరల్ మజ్దూర్ సంశుద్దీన్ కలిసి తొలగిస్తున్న క్రమంలో ఒక్కసారిగా పై కప్పు కూలింది. ఈ ఘటనలో ఈ ఇద్దరికి గాయాలయ్యాయి. వెల్డర్ వినోద్ ఎడమ కాలు విరుగగా, సంశుద్దీన్ గదవపై బొగ్గు పెల్లలు పడి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న సేఫ్టీ మేనేజర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

**- రక్షణ చర్యలు ఏవి.?**

సంస్థ నిర్దేశించిన లక్ష్యాలతో అధికారులు కార్మికులపై ఒత్తిడి పెంచుతునర్నారని, ఈ నేదప్యంలోనే కార్మికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉత్పత్తి లక్ష్యం అధిగమించే క్రమంలో అధికారులు కార్మికుల సేఫ్టీని గాలికి వదిలేస్తున్నారని, ప్రమాదాలకు పని ఒత్తిడి కారణమని కార్మిక సంఘాలు మండి పడుతున్నారు. ఎప్పుడూ ఉత్పత్తి లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలి, ఇంకా పని సమయం పెంచాలి, ఎవరూ గైర్హాజరు కావొద్దంటూ చెప్పే అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం లేదంటూ చెప్తున్నారు. అయితే వరుస ప్రమాదాలు జరుగుతున్న నేపద్యంలో గని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. కేవలం ఉత్పత్తిపైనే కాకుండా కార్మికుల రక్షణపై కూడా శ్రద్ద చూపాలని కోరుతున్నారు.

# 21న ఖమ్మంలో టీడీపీ బహిరంగ సభ

**(మొదటి పేజీ తరువాయి..)**

సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీడీపీ ఆధన్వర్యంలో జరగబోతున్న తొలి బహిరంగ సభకు ఖమ్మం వేదిక అవుతుండటం తీవ్ర చర్చకు దారి తీసింది. టీడీపీలో తిరిగి మాజీల చేరికలు ఉంటాయని కూడా ప్రచారం జరుగుతోంది.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*




దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత అధ్యఓతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేకంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, దివ్యాంగుల సాధికారత కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు పథకాల అమలుకు చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కనీస అవసరాలను తీర్చుకోవాడానికి సరిపోని దివ్యాంగుల పెన్షన్ 3116లకు పెంచిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభత్వానిదేనని, వారికి కావలసిన ఉపకరణాలు అందించి వారి ఉన్నతికి తోడ్పాటునందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, డీఎంఅండ్‌హెచ్‌వో డా.బి.సాంబశివరావు, మెప్మా, పీడీ భద్రు, అడీషనల్ డీ. ఆర్డీవో రావు, ఏఈవో శ్రీనివాసరావు, సిడిపివోలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో పెచ్చులూడుతున్న స్లాబ్..!

**-ఆందోళనలో కార్యాలయ సిబ్బంది**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని స్లాబ్ పెచ్చులూడి పడడంతో సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఎస్‌టీవో కార్యాలయం పక్కన స్లాబుపై నుంచి పెచ్చులూడుతున్నాయి. ముఖ్యంగా అటువైపు మరుగుదొడ్డి ఉండడంతో సిబ్బంది మరుగుదొడ్డికి వెళ్లాలన్నా అవసరాల నిమిత్తం ఎస్‌టీవో కార్యాలయానికి వెళ్లడానికి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు భయాందోళన చెందుతున్నారు. 37సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ భవనం శిథిలావస్థకు చేరుకుంది. వానాకాలం స్లాబ్ కురవడంతో కార్యాలయంలో కూర్చోవాలంటే సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. విధులలో భాగంగా బదిలీపై ఎందరో తహసీల్దార్లు వచ్చివెళ్లారుగానీ శిథిలావస్థకు చేరుకున్న కార్యాలయం గురించి పట్టించుకున్న వారులేరు. కానీ ఇటీవల బదిలీపై వచినచన తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్ తహసీల్దార్ చాంబర్‌తోపాటు పక్కనున్న గదులను దాతల సహకారంతో కొంతవరకు మరమ్మతులు చేయించి కార్యాలయానికి నూతన శోభ తీసుకవచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఎస్టీవో కార్యాలయం పక్కన స్లాబ్‌కు పెచ్చులూడి ఎప్పుడు తలమీద పడుతాయో నని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. శనవారం ఉదయం స్వీపర్ ఫ్లోర్‌ను ఊడ్చి పక్కకు వచ్చిన వెంటనే పెద్దఎత్తున పెచ్చులూడి పడి పెనుప్రమాదం తప్పింది. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నారు.

**-కలెక్టర్ దృష్టికి తీసుకపోతా..:**

కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడిపడుతున్నది వాస్తవమే. ఆర్ అండ్ బి ఏఈని పిలిపించి భవనాన్ని కూల్చివేయాలా లేక మరమ్మతులు చేయించాలా ఏఈ సూచనల మేరకు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి ఆయన ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని స్థానిక తహసీల్దార్ లావుడ్యపూల్‌సింగ్ చౌహాన్ తెలిపారు.

# సాయి స్ఫూర్తి విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపిక

*సత్తుపల్లి,డిసెంబర్ 3, ప్రభాతవార్త :*
మండలంలోని బి. గంగారంలోగల సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులకు టాస్క్ వారి సహకారంతో ప్రముఖ కంపెనీ ఎంఎన్‌సీ సాఫ్ట్ వేర్ కంపెనీ అయిన అడ్వైవర్స్ టెక్నాలజీస్ ఎల్ఎల్‌పి ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదు వారు శనివారం విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ / సీఈవో ఆధిత్య కుమార్ ఆధ్వర్యంలో టెక్నికల్ మేనేజర్ మౌనిక, హెచ్‌ఆర్ మేనేజర్ సమీరా, బజ్మోల్‌లు రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో కొనిజర్ల దివిజ, పరాంకుశం కోమలి, పుచ్చకాయల సుదామయి, సానబోయిన జాహ్నవి వనమా భవ్య అనే విద్యార్థులు అడ్వైవర్స్ టెక్నాలజీ ఎల్ఎల్‌పీ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాదు కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా వివిధ కేటగిరిలలో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వూటుకూరి శేషారత్న కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి జాతీయ స్థాయి కంపెనీలు మా కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం ఈ పరంపరలో మరో అద్భుత అవకాశం అందిపుచ్చుకున్న మా కళాశాల ఆణిముత్యాలు అత్యున్నత ప్రతిభ కనబరిచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. గత నెలలో జాతీయస్థాయి ఆన్ లైన్‌లో సాయి స్ఫూర్తి విద్యార్థినీ, విద్యార్థులు అర్హత సాధించి సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా ఇప్పటి వరకు మొత్తం 05 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. వీరి బీటెక్ చివరి సంవత్సరం పూర్తయిన వెంటనే ఉద్యోగానికి చేరాల్సి వుంటుందని తెలిపారు. వీరి వేతనం రూ. 4. 5 ఎల్ పీఏ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూల కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డా. బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఉడ్యుకషనల్ ట్రస్టీ బండి అన్విదలు విద్యార్థులకు వర్చువల్ రియాలిటి సిస్టమ్ ద్వారా అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాల కరస్పాండెండ్ దాసరి ప్రభాకర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను నిర్ణయించే యువతకు విద్య ఒక మంచి విలువైన ఆభరణం వంటిందని విశ్లేషించారు. కళాశాల డైరెక్టర్ చెన్నుపాటి విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో మెరుగైన అవకాశాలు పొందడానికి ఇంజనీరింగ్ గ్రాడ్యుకేషన్ కోర్సులలో కష్టపడి చదివి మంచి పట్టు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల టాస్క్ ఇంచార్జి బి. సంతోష్‌కుమార్ మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# తడిపొడి చెత్తపై ఛైర్మెన్ వినూత్న ప్రచారం

### -తడిపొడి చెత్తబండిని నడుపుతూ ఛైర్మెన్ చెత్తసేకరణ

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
తడిపొడి చెత్త సేకరణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు వినూత్నంగా ప్రచారం చేపట్టారు. పట్టణంలోని వార్డులలో చెత్తను సేకరించే వాహనాన్ని స్వయంగా ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు నడుపుతూ ఇంటింటికీ చెత్తసేకరణ చేపట్టారు. మరో వైపు ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ అంకుశ్‌షావళి తడిపొడి చెత్తసేకరణపై మైక్‌లో ప్రచారం నిర్వహించారు. ఒక వైపు చెత్తసేకరణను చేపడుతూనే ప్రతి ఇంటివద్ద ఇంటి



యజమానులతో ఆ బస్తీవాసులతో ముఖ్యంగా మహిళలకు తడి,పొడి చెత్త వేరుచేయు విధానాన్ని, ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రజలు చేపట్టాల్సిన పనులను స్వయంగా వారికి వివరించారు. మున్సిపల్ ఛైర్మెనే చెత్తసేకరణ వాహనాన్ని నడుపుతూ చెత్తసేకరణ కార్యక్రమాన్ని చేపట్టడంతో ప్రజలు సైతం తడి,పొడి చెత్త వేరుచేయడం, ప్లాస్టిక్ వాడకంపై పూర్తి స్థాయి అవగాహన కల్పించినట్లైందని పలువురు పేర్కొంటున్నారు. ఇల్లెందు పురపాలకాన్ని జీరో వేస్టేజ్, పారిశుద్ధ్య విభాగంలో నెం.1గా, తడి, పొడి చెత్త సేకరణలో అగ్రగామిగా ఉండటం వల్ల స్వచ్ఛ సర్వేక్షణ్ 2022-23లో ఇల్లెందు పురపాలకం అగ్రస్థానంలో నిలవడం ఖాయమన్ని ఛైర్మెన్, కమిషనర్ అన్నారు. ప్రజలందరి సహకారంతోనే ఇది సాధ్యమౌతుందని, ప్రజలు ఇళ్లలో ప్లాస్టిక్ వాడకానిఇ్న పూర్తిగా నివారించాలని, ప్లాస్టిక్ వల్ల వచ్చే నష్టాలను సైతం ప్రజలకు వివరించారు. ప్రతి ఇళ్లు, వీధి, వార్డు పరిశుభ్రంగా ఉంటేనే పట్టణం సైతం స్వచ్ఛ పట్టణంగా మారుతుందని అన్నారు.

# శాంతి నిలయంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

*వైరారూరల్,డిశెంబర్03,ప్రభాతవార్త:*
మార్పు స్వచ్ఛంద దినోత్సవం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మానసిక వికలాంగ ుల శరణాలయం శాంతి నిలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వైరా మండలం రెబ్బవరం గ్రామస్థులు, మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు సిలివేరు రామకృష్ణ, శాంతి నిలయంలోని దివ్యాంగుల అవసరముల నిమిత్తంరూ.30వేలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం అనాధ దివ్యాంగ పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు.



మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ వైకల్యం వలన వచ్చే ఎన్నో అవరోధాలను అధిగమిసూనత మనందరికి స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులను గౌరవించాలని, మనం కూడా వారికి చేయూత అందించాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతగా సేవా గుణంతో జీవించడానికి ప్రతిఒక్కరూ ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ శాంతి నిలయంలో నిరంతరం దివ్యాంగులకు సేవ చేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు సిలివేరు రామకృష్ణ, శాంతి నిలయం సిస్టర్ ఆల్ఫీ, బిజిలి మరియా, రొజిలియా, శ్రతి, సంజనా,మేఘన, సోను,సుప్రియ పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా విప్పలమడక గ్రామ కార్యదర్శి

*వైరారూరల్,డిశెంబర్03,ప్రభాతవార్త:*
ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగామండలం విప్పలమడక కార్యదర్శి వేము రామకృష్ణ ఎన్నికయ్యారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2022-23 సంవత్సరంలో దివ్యాంగులఅత్యధిక పనిదినములు కల్పించినందుకు వారి పట్ల మానవతా దృక్పధం చూపించినందుకు గ్రామంలో పారిశుద్ధ్యం పరిపాలన విభాగాల్లో ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తున్నందుకు రామకృష్ణని ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎన్నిక చేసి ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో శాలువాతో సత్కరించి ప్రతిభా



## నేరాలు-దారుణాలు

## జాతాను జయప్రదం చేయాలి



*తల్లాడ, ప్రబాతవార్త,డిసెంబర్ 3*
కేం ద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2020 నూతన విద్యావిదానంలో అనేక లోపాలు ఉనాన్యని, వాటిని బలవంతంగా అమలు చేయాలనే ప్రయత్నం చేస్తుందని, దీనిలో లోపాలను సవరించి నూతన విద్యావిదానాన్ని రూపొందించాలని టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి సుధాకర్ డిమాండ్ చేసారు. తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘ మండల ఆఫీస్ బేరర్ల సమావేశం అధ్యక్షులు పర్మానాయక్ అధ్యక్షతన జరిఇంది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యావిదానాన్ని సవరించాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 5న తల్లాడ, నూతనకలు, మిట్టపల్లిలలో నిర్వహిస్తున్న జాతాను జయ ప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాపయ్య, ప్రగతికుమారి, సమ్మయ్య, రఫీ, వెంకటేశ్వర్లు, దాసు, సునీత, మురళీకృష్ణ, కృష్ణార్జునరావు, శ్రీహరి పాల్గొన్నారు.

## విద్యార్దులు చదువుపై శ్రద్ద వహించాలి



*తల్లాడ, ప్రబాతవార్త,డిసెంబర్ 3*
బాల ్యంనుండే విద్యార్దులు చదువుపై శ్రద్ద వహిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తల్లాడ జడ్పిటిసి దిరిశాల ప్రమీల అన్నారు. మండలంలోని రామానుజవరం ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడీ కం ద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్దులు చక్కగా చదువుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు ప్రభుత్వం విద్యార్దులకు సకల సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మద్యాహ్న భోజనాన్ని పరిశీలించి చిన్నారులతో కొద్దిసేపు గడిపారు ఈ కార్యక్రమంలో తెరాస జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీటీచర్లు పాల్గొన్నారు

## నిధులు మంజూరు పట్ల హర్షం



*తల్లాడ, ప్రబాతవార్త,డిసెంబర్ 3*
తల్లాడ వయా మల్లారం-గంగదేవిపాడు బిటి రోడ్డు నిర్మాణానికి రూ.9 కోట్లు నిదులు మంజూరు పట్ల రైతులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా సిఎం కెసిఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంఎల ఏ సండ్ర ప్లెక్సీలకు పాలాభిషేకం, పూలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో డి వెంకటలాల్, సీతారాములు, నరసింహారావు, రామారావు, కటికి వెంకట రామారావు పాల్గొన్నారు.




## డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలి -సీపీయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో నిర్మాణమవుతున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం ఏఎంసీ కాలనీ మనుబోతుల చెరువు ప్రాంతాలలో నిర్మిస్తున్న వాటిని సీపీయం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సా రెడ్డి మాట్లాడుతూ .. గత ఐదేండ్ల క్రితం సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేసిన ఇండ్ల నిర్మాణాలు నేటికి పూర్తికాలేదని, ఇండ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని, వాటిని త్వరిత గతిన పూర్తి చేసి అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనేక డబుల్‌బెడ్‌రూం ఇల్లు పునాదుల్లోనే తుప్పలు మెలిచి ఉన్నాయని, అసాంఘిక కార్యక్రమాలను నిలయాలుగా మారాయని వాపోయారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించి వెంటనే పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా పట్టణ నాయకులు సున్నం గంగా, భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, పీ.సంతోష్, యు.జ్యోతి, ఎన్.నాగరాజు, జీ.లక్ష్మణ్, చేగొంటి శ్రీను, ఎస్డీ ఫిరోజ్, శాఖ కార్యదర్శి లక్ష్మణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననల్లబెల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి ప్రశంసాపత్రం అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం 2022 పురస్కరించుకుని దివ్యాంగులకు గ్రామపంచాయతీలో అత్యధిక పనిదినాలు కల్పించినందుకు గాను కృషి చేసిన దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సీ.హెచ్.శోభారాణికి జిల్లా ఉన్నతాధికారులు శనివారం ఒక ప్రశంసాపత్రాన్ని అందించారు. కొత్తగూడెంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిఆర్‌డీఏ జిల్లా అదికారి మధుసూదన్‌రాజు చేతులమీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని ఆమె అందుకున్నారు. 2021 -2022 సంవత్సరంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామపంచాయతీలో ఉన్న 10 మంది జాబ్‌కార్డ్ కలిగి ఉన్న దివ్యాంగులకు మండలంలోనే అత్యధికంగా 363 పనిదినాలు కల్పించినందుకు గాను దుమ్ముగూడెం మండలం తరుపున శోభారాణిని ఎంపిక చేసి ఈ ప్రశంసాపత్రాన్ని ఉన్నతాధికారులు అందించారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదల్లో కూడా ఉత్తమ పనితీరు కనపరిచినందుకు శోభారాణిని అభినందిస్తూ జిల్లా కలెక్టర్ అవార్డును కూడా అందించారు. మండలంలోని ఉత్తమ పనితీరు కనపరిచి జిల్లా అధికారులచే ప్రశంసాపత్రాన్ని అందుకున్న శోభారాణిని, మండల అధికారులు, తోటి ఉద్యోగస్తులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆమెకు అబినందనలు తెలిపారు.



# ఎల్‌ఎల్ రోడ్డుకు మోక్షం

**-ములకపాడు టూ చెరుపల్లి వరకు రోడ్డు విస్తరణ**

**-కల్వర్ట్ పనులను ప్రారంభించిన ఆర్ అండ్ బీ శాఖ అధికారులు**

**-రోడ్డు నిర్మాణం కోసం రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఏజెన్సీ వాసులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని రెండవ అతి ప్రధాన రహదారి అయిన గతంలో ఎల్ ఎల్ రోడ్డుగా పిలువబడే లక్ష్మీనగరం టూ లక్ష్మీపురం రహదారి విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. దుమ్ముగూడెం మండలంలో అనేక గ్రామాలను కలుపుకుంటూ వెళ్ళే ఈ ప్రధాన రహదారి ఎన్నో సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకుని రహదారిపై అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అనేక మంది వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆ ప్రాంత ప్రజలు ఎన్ని సార్లు ఆర్ అండ్ బీ అధికారులకు విన్నవించుకున్నా రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించలేదు. ఇటీవల రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలిచిన అదికారులు ఆ ప్రక్రియను పూర్తి చేసి రోడ్డు విస్తరణలో భాగంగా ముందుగా కల్వర్ట్‌లను వెడల్పు చేయడం, నూతనంగా రహదారికి అవసరమైన కల్వర్ట్ పనులను ప్రారంభించారు. ములకపాడు గ్రామం నుండి చెరుపల్లి గ్రామం వరకు 0/0 కిలో మీటర్ నుండి 20/0 వరకు ఈ రహదారి నూతన రహదారి నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఎల్‌డబ్ల్యూఈ నిధులు సుమారు రూ. 21 కోట్ల నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో ఈ రహదారి విస్తరణ పనులను చేపట్టనున్నారు. గత రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ రహదారి శిథిలావస్థకు చేరుకోవడంతో వాహనదారులు, సైకిలిస్టులు, పాదచారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నిత్యం మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఈ రహదారి గుండా ప్రయాణించలేక నానా ఇబ్బందులు పడేవారు. అత్యవసర పరిస్థితులలోనైతే పేషెంట్లు నరకాన్ని చూసేవారు. వర్షాకాలంలో రహదారిపై గోతులను గుర్తించలేక అంచనా వేయలేక అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. మూలమలుపులు, ఇరుకు కల్వర్ట్‌లతో ద్విచక్రవాహనాలపై వెళ్తున్న అనేకమంది ప్రమాదాల భారిన పడి తమ ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు జరిగాయి. ములకపాడు నుండి సుమారు 20 కిలోమీటర్ల మేర నూతనంగా డబుల్‌రోడ్ బీటీ నిర్మాణ పనులను అధికారులు చేపట్టనున్నారు. ఈ రహదారి నిర్మాణ పనులు పూర్తి అయితే దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీలో ఉన్న అనేక గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు సులభతరం అవుతుంది. సుమారు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఏజెన్సీ వాసుల కష్టాలను గట్టెక్కించేలా ఈ రోడ్డు నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేసి నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

# విద్యుత్ శాఖ సార్లు మా మొర ఆలకించరు

**-మా పాఠశాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ వద్దు ప్లీజ్**

**-శిశు మందిర్ పాఠశాల చిన్నారుల వేడుకోలు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



విద్యుత్ శాఖ సార్లు మా పాఠశాల పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయొద్దు ప్లీజ్ అంటూ చిన్నారులు విద్యుత్ శాఖ అధికారులను వేడుకుంటున్నారు. మండల కేంద్రంలోని స్థానిక శిశుమందిర్ పాఠశాల ప్రహరీ పక్కన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం కొరకు ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారులు సిమెంట్ దిమ్మెను నిర్మించారు. ఈ క్రమంలో ఆ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయొద్దని పలుమార్లు విన్నవించుకున్న స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న దృష్టికి తీసుకెళ్లి అధికారులు స్పందించడం లేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు అదే ప్రాంతంలో వేరే స్థలం ఉన్నప్పటికీ పాఠశాల ప్రహరీ పక్కన ఏర్పాటు చేయడం తగదని తమను ఇబ్బందులకు గురి చేయొద్దని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వేడుకుంటున్నారు. ఇకనైనా ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరేచోట ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మండల ప్రజలు, సామాజికవేత్తలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## భద్రాద్రి దేవస్థాన పూజావివరాలు తెలియజేసే కరపత్రాలు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిత్యం జరుగు పూజా వివరాలు, ప్రసాద వివరాలను కరపత్రాలలో ప్రచురించి మొత్తం 50వేల కరపత్రాలను ఎల్‌ఐసీ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో శనివారం దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ 50వేల కరపత్రాల విలువ సుమారు రూ.1.4 లక్షలు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ థామస్, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఎం.ఎస్.చిరంజీవి, భద్రాచలం బ్రాంచ్ మేనేజర్ గోపాలకృష్ణ, గట్టు వెంకటాచార్యులు, పీ.శ్రీనివాసరావు, జే.వీ.రత్నారావు, ఏఏవో శంకర్, ఏవో నరసింహారావు, నందనగుప్త, ఏజెంట్లు, డెవెలప్‌మెంట్ ఆఫీసర్లులు పాల్గొన్నారు. దేవస్థాన అధికారులు దేవాలయ ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.



## ఎస్‌ఎస్‌సీ నియామక పరీక్షలకు శిక్షణ కొరకు అభ్యర్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

ఎస్‌ఎస్‌సీ నిర్వహించే పరీక్షలకు సిద్ధమయ్యే తెలంగాణ రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు అవసరమయ్యే శిక్షణను తెలంగాణరాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ హైద్రాబాద్‌చే 60 రోజులు ఉచితంగా ఇచ్చుటకు పీఈటీసీ హైద్రాబాద్‌లో ఏర్పాట్లు చేయడమైనదని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థుల డిగ్రీ ఆధారంగా ఎస్టీ -75, ఎస్సీ -15, బీసీ -10 చొప్పున మొత్తం 100 మంది అభ్యర్థులకు 02.01.2023 నుండి శిక్షణ ఇవ్వబడునని,ఈ శిక్షణ పొందుగోరు అభ్యర్థులు హెచ్‌టీటీపీ://స్టడీసర్కిల్.సీజీజీ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లో 02.12.2022 నుండి 17.12.2022 వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కోచింగ్ ఎంపిక మెరిట్ రిజర్వేషన్ ప్రాతిపదికన శిక్షణకై అభ్యర్థులను ఎంపిక చేయబడునని, ధరఖాస్తులు చేసుకునే తెలంగాణ అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షలు దాటకూడదని, మరిన్ని వివరాలకు 8309494387 ఫోన్ నెంబర్‌కు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు అన్ని పనిదినాలలో సంప్రదించాల్సిందిగా తెలియజేశారు.

## వికలాంగుల సంక్షేమ చట్టం వారి హక్కుల కల్పనలో ఓ మైలురాయి

మధిర, డిసెంబర్ 4, ప్రభాతవార్త :




దివ్యాంగుల సంక్షేమ చట్టం అమలు వారికి హక్కులను కల్పించడంలో ఓ మైలురాయి వంటిందని మధిర జూనియర్ సివిల్ జడ్జీ డి ధీరజ్‌కుమార్ శనివరం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం అని పురస్కరించుకొని పట్టణంలోని వసంతమ్మ సేవా సదనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఐక్యరాజ్యసమితి 1997లో డిసెంబర్ 3ను అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. తదనంతరం ప్రపంచంలో అన్ని దేశాలు ఈ పరంపరను కొనసాగిస్తున్నాయని తెలిపారు. దివ్యాంగులకు సమాన అవకాశాలు,హక్కులు కల్పించి సమాజాభివృద్ధిలో భాగం చేయాలనే సంకల్పంతో ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయం ప్రపంచ దేశాలలో 100కోట్లకు పైగా ఉన్న దివ్యాంగులకు సంక్షేమాన్ని రక్షణను కల్పించగా మారిందని పేర్కొన్నారు. మనదేశంలో 2.68కోట్ల మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. మన రాజ్యాంగం 41ఆర్టికల్‌లో దివ్యాంగుల కోసం నిర్దిష్ట ప్రణాళికలు చేపట్టాలని సూచించిన మేరకు 1995లో దివ్యాంగుల సంక్షేమ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పొందించి అమలులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. మన మధ్యలో ఉన్న దివ్యాంగులు పట్ల ప్రేమానురాగాలో స్నేహ సోదరుభావంతో వ్యవహరిసూనత తోడ్పాటును సహకారాన్ని అందించాల్సిన బాధ్యతను గుర్తు పెట్టుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను దివ్యాంగులకు పూర్తి స్దాయిలో వర్తింపచేసేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి కనకపూడి అనిలనకుమార్, బార్ అసోసియేషన్ అధనయక్షుడు బోజెడ్ల పుల్లారావు, న్యాయవాదులు చావలి రామరాజు, మేడేపల్లి సతీష్, సేవాసదనం ఇన్‌చార్జీ నారీ కుమార్, కోమటిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా శ్రీహరికృష్ణ

మధిర,డిసెంబర్ 3, ప్రభాతవార్త :



ఉత్తమ పంచాయితీ కార్య దర్శిగా మండలానికి చెందిన నిదానపురం జాలిముడి గ్రామాల పంచాయితీ కార్యదర్శి రేగండ్ల శ్రీహరికృష్ణ, డీఆర్డీఏ పిడి విద్యాచం దనలు అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. శని వారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురష్కరించుకుని ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు సన్మానించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2022-23 సంవత్సరంలో మధిర మండలంలో నిదానపురం గ్రామ పంచాయితీ, జాలిముడి గ్రామ పంచాయితీలలో దివ్యాంగులకు అత్యధిక పని దినములు కల్పించినందుకు శ్రీహరికృష్ణతో పాటు ఉత్తమ క్షేత్ర సహాయకులుగా జాలిముడికి చెందిన అయిలూరి గోవర్ధనరెడ్డిలను జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ నుండి ఎంపిక చేశారు. ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా ఎంపికై సన్మానం పొందిన శ్రీహరికృష్ణను ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది అభినందించారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ లింగాల

మధిర,డిసెంబర్ 3, ప్రభాతవార్త :



ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం టీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ప్రారంభించారు. పట్టణంలోని మానసిక వికలాంగుల సేవాసదనంలో మానసిక వికలాంగ పిల్లలతో కలిసి ఆయన కేకును కట్ చేసి పిల్లలకు పంచారు. అనంతరం టీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల పట్టణ పార్టీ బాధ్యులు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



బోనకల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వివిధ గ్రామాల నుంచి దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో మండల విద్యా వనరుల కేంద్రానికి తరలివచ్చారు. అనంతరం ఎఈవో వై ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీపీ కె సౌభాగ్యం ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగుల దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ భూక్యా సైదానాయక్, ఎపీఎం పద్మలత, ఐఈడి టీచర్లు పుల్లారాణి, సూరయ్య, కేర్ టేకర్ పద్మ, విద్యాశాఖ సిబ్బంది, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లి కార్యదర్శి రమేష్‌కు ప్రతిభ ప్రశంస పత్రం



కామేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం జాస్తిపల్లి పంచాయితీ కార్యదర్శి తంబళ్ళ రమేష్‌కు ప్రతిభా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శనివారం జాతీయ గ్రామీణ అభివృద్ధి హామీ పథకంలో ఉత్తమ సెవలకులకు గాను రమేష్‌కు ప్రతిభా ప్రశంసా పత్రమును అందజేసి సేవలను కొనియాడారు. తమకు సహకరించిన గ్రామ పంచాయితీ సర్పంచ్ నిక్కిలి కళావతి, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు, గ్రామ పెద్ద తోటకూరి శివయ్య, గ్రామ పంచాయితీ సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబుకి, సినియర్ మేట్‌లకి, సహకరించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆదర్శంగా నిలచి అభినందనలు పొందిన కార్యదర్శి రమేష్‌ను ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవిఎస్, ఏపీవో వి శ్రీరాణి, ఇజస్ సిబ్బంది అభినందించారు.

## టీఆర్ఎస్‌కు ఎర్రగుంట దంపతుల రాజీనామా

మధిర,డిసెంబర్ 3, ప్రభాతవార్త :



తెరాస పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ మాజీ ఎంపీఈప ఎర్రగుం లక్ష్మీ ఆమె భర్త తెరాస నాయకులు ఎర్రగుంట రమేష్ శనివారం తెరాస పార్టీకి రాజీనామా చేశారు. 20ఏళ్ళుగా ప్రజా ప్రతినిధులుగా రాజకీయ పార్టీలో నాయకులుగా ఉంట ప్రజల సమస్యల పరిష్కారంలో తమ వంతు బాధ్యతలను నిర్వహిసూనత వస్తున్నామని తెలిపిన ఇరు వర్గాలు ఆధిపత్య ధోరణి నేపథ్యంలో గడిచిన కొంతకాలంగా సీనియర్లుగా ఉన్న తమకు పార్టీలో మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా బాధ్యతల నిర్వహణలో తమ పట్ల నిర్లక్ష్యంతో పాటు సముచిత స్దానం కల్పించకపోవడంతో తాము ఈ నిర్ణయాన్ని తీసుకుంటున్నట్లు ఎర్రగుంట దంపతులు పేర్కొన్నారు. అమ్మ రాజీనామా పత్రాన్ని జిల్లా పార్టీ అద్యక్షుడు తాతా మధుకు పంపినట్లు రమేష్ దంపతులు తెలిపారు. ఎర్రగుంట లక్ష్మీ తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో మధిర ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధిర మున్సిపాలిటీకి జరిగిన 2ఎన్నికలలో ఈమె కౌన్సిలర్‌గా ఎన్నికైయ్యారు. ఎస్సీకి రిజర్వ్ చేయబడిన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి లక్ష్మీ పోటీపడ్డారు. అలాగే ఎర్రగుంట రమేష్ తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అనుచరునిగా జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షునిగా ఆ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి రాజకీయ పునరీకరణలో భాగంగా తెరాస పార్టీలో చేరారు. ప్రస్తుతం వీరు తీసుకున్న నిర్ణయం పట్ల తెరాస పార్టీలో భిన్న వాదనతో కూడిన చర్చ జరుగుతుందడగా వీరు ఓ జాతీయ పార్టీలో చేరబోతున్నట్లు పట్టణంలో చర్చ జరగడం గమనార్హం.

**- రాజీనామా లేఖను తాతమధుకు పంపించిన రమేష్**

పార్టీలో సరైన ప్రాధాన్యత లేకపోవడం మధిరలో టీఆర్ఎస్ పార్టీలో గ్రూపు రాజకీయాల్లో ఇమడలేక టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రమేష్ దంపతులు ప్రకటించారు.




## శాంతి నిలయంలో దివ్యాంగుల దినోత్సవం



బోనకల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వైరా మండలం రెబ్బవరం గ్రామస్తులు, మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు సిలివేరు రామకృష్ణ శాంతి నిలయంలోని దివ్యాంగుల అవసరముల నిమిత్తం రూ. 30వేలు ఆర్ధిక సహాయం చేశారు. అనంతరం అనాథ దివ్యాంగ పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచనచంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ... వైకల్యం వలన వచ్చే ఎన్నో అవరోధాలను అధిగమిసూనత మనందరికి స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులను గౌరవించాలని, మనం కూడా వారికి చేయూత అందించాలని అన్నారు. సమాజం పట్ల బాద్యతగా, సేవా గుణంతో జీవించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, సిస్టర్ బిజిలీలు మాట్లాడుతూ..... శాంతి నిలయంలో నిరంతరం దివ్యాంగులకు సేవ చేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. మానవత్వంతో ప్రతి ఒక్కరూ శాంతి నిలయంలోని దివ్యాంగులను ఆదరించాలని, చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అద్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు సిలివేరు రామకృష్ణ, శాంతి నిలయం సిస్టర్స్ ఆల్ పీ, సిస్టర్ బిజిలీ, మరియా రొజిలియా, సృతి, సంజనా, మేఘన, సోను, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## 4న జిల్లా పరిషత్ చైర్మన్ కమల్‌రాజు పర్యటన

బోనకల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ చైర్మన్, మధిర ఇన్‌చార్జీ లింగాల కమల్‌రాజు బోనకల్ మండలంలోని పలు కార్యక్రమాలలో ఈ నెల 4న ముఖ్య అతిదిగా పాల్గొనన్నున్నారు. మండల కేంద్రం సాయిబాబా ఆలయం ప్రక్కన నూతనంగా నిర్మించబడిన ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉదయం 9.30గంటలకు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ క్రీడా జట్ల ఎంపిక స్దానిక శాంతి స్నేహ వారి ఆధ్వర్యంలో పురుషులు, మహిళల జట్ల ఎంపిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరగబోతున్న కార్యక్రమానికి ఉదయం 10గంటలకు పాల్గొననున్నారు. జానకిపురం గ్రామ సీనియర్ టీఆర్ఎస్ నాయకులు గంధసిరి కృష్ణ కుమార్తెకు ఓణల వేడుక కార్యక్రమం స్దానిక ఏఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఉదయం 10:30గంటలకు పాల్గొననున్నారు. టీఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల కమిటీ సభ్యులు అనుబంధ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రైతు పోరుబాటను విజయవంతం చేయండి

కామేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు పోరుబాట కార్యక్రమంలో సోమవారం ఉదయం 10:30గంటలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇల్లందు నియోజకవర్గ కో ఆర్డినేటర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి శనివారం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని సినియర్ కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి, టేకులపల్లి, గార్ల, బయ్యారం, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్ మండలాల అధ్యక్షులు, నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ, ఐఎన్‌టీయుసీ నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో భారీగా పాల్గొని విజయవంతం చేయవల్సిందిగా కోరారు.




# ఫామాయిల్ సాగుపై దృష్టి సారించండి: ఏడీఏ అఫ్జల్ బేగం

*చంద్రుగొండ, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

మండలంలోని రైతులందరూ ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి సారించే విధంగా రైతులను మోటివేట్ చేస్తున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ వ్యవసాయశాఖ అధికారి అఫ్జల్ బేగం అన్నారు. శనివారం మండలంలోని ఉన్న పురుగు మందుల దుకాణాలను ఆమె పరిశీలించి శాంపిల్స్ సేకరించినట్లు చెప్పారు. ముందుగా మండలంలోని రైతులందరూ పీఎం కిసాన్ ద్వారా వస్తున్న ఎకరానికి రూ.6 వేలు అందిస్తున్న పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అందుకు కావాల్సిన వివరాలు రైతులు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండాలని, ఆ రైతు ఇన్‌కం ట్యాక్స్ కట్టకూడదు, అలాగే ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదని, ఇంట్లో ఇద్దరు ఉన్న ఒక్కరికే ఈ అవకాశం కల్పిస్తుందని, వారి ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ అనుసంధానం కలిగి ఉండాలని, వారందరూ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 22,600 మందికి గాను 17,300 కేవైసీ చేసుకున్నట్లు మిగిలిన 4300 మంది కూడా 15 రోజుల్లోపు చేసుకోవాలని



అన్నారు. అదే విధంగా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాలు మండలంలో నాలుగైదు కేంద్రాలు ప్రారంభించినట్లు చెప్పారు. అందులోనే రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించే ముందు తప్పనిసరిగా వ్యవసాయశాఖ అధికారి ఇస్తున్న టోకెన్ ఇచ్చిన తర్వాతనే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం రైతులకు ధాన్యాన్ని మంచి ధర అందిస్తున్నట్లు చెప్పారు. సన్నాలకు క్వింటాకు రూ.2060, ఇతర రకానికి రూ.2040 ఇస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ సంవత్సరంలో యాసంగిలో రైతులు తమకు నచ్చిన పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. అందులోనే భాగంగా అవకాశం ఉన్నంత వరకు అంతరపంటలను వేసుకోవడం వల్ల రైతుకి వేలు జరుగుతుందన్నారు. ఇక ఆయిల్‌ఫామ్ ఇప్పటికే నియోజకవర్గంలోనే 30 వేల ఎకరాలు దాటిందన్నారు. మరో 10 వేల ఎకరాల్లో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతులకు పట్టాదారు పాస్ బుక్కు నీరు పెట్టేందుకు బోర్ మోటార్ డ్రిప్పు కలిగి ఉన్న రైతులకు సబ్సిడీ ద్వారా ఎకరానికి 57 మొక్కలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఒక్క మొక్క రూ.250 ఉన్న మొక్కను సబ్సిడీ ద్వారా కేవలం రూ.21 కే అంటే కేవలం రూ.1420 డీడీ తీస్తే సరిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



సింగరేణి ప్రైవేటీకరణపై మాట తప్పని ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. మోడీ హటావో... దేశ్‌కి బచావో అనే నినాదంతో టీఆర్ఎస్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు నినాదాలు చేశారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ జాతి సంపదను మొత్తం అదాని, అంబానీ చేతులలో పెట్టి, దేశంలో ఉన్నటువంటి నిరుద్యోగులను పెంచుతున్నారని, మోడీని గద్దె దించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఎంపీపీలు బాదావత్ శాంతి, భూక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్‌పాషా, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కొత్త పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



దేశంలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్లమెంట్ భవనంగా నామకరణం చేయాలని మాలవమానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతిరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని పీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం హర్షణీయమని, పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రవీందర్, మల్లెల రామనాథం, జేబీ శౌరి, నడ్డి రవికుమార్, మధుసూధన్‌రావు, పూసపాటి శ్రీనివాస్, సూరిబాబు, బొంకూరి పరమేష్, రత్నకుమారి, రాములమ్మ, మందా నిర్మల, భాగ్య, పల్లి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాగుల దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీస్, దివ్యాంగుడైన పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషాలను ఈ సందర్భంగా సన్మానించారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, ఎన్ఆర్ఐ దంపతులు ప్రమీల, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు కుమార్తె వైద్యానికి బాసటగా జీఎస్ఆర్ ట్రస్టు

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం జర్నలిస్టు కుమార్తె వైద్యానికి డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు బాసటగా నిలిచింది. కార్పోరేట్ ఆస్పత్రిలో ఖరీదైన శస్త్ర చికిత్సను ట్రస్టు ద్వారా జరిపించారు. జర్నలిస్టు కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్న డాక్టర్ గడల శ్రీనివాసరావును జర్నలిస్టు సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. సాక్షి దినపత్రిక విలేఖరి సంపత్ కుమార్తె బ్లెస్సీ 8వ తరగతి చదువుతోంది. గత వారం రోజులుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న బాలిక ఇబ్బందిని కుటుంబ సభ్యులు జీఎస్ఆర్ ట్రస్టుకు తెలిపారు. వైద్య పరీక్షలో బాలిక కడుపులో 13 అంగుళాల గడ్డ ఉన్నట్లు గుర్తించిన వైద్య బృందం ఆపరేషన్ ద్వారా విజయవంతంగా తొలగించారు. హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సేవా నిరతిపై జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## కోలిండియా ఫుట్‌బాల్ పోటీలను తిలకించిన పొంగులేటి

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*




కోలిండియా స్థాయి ఫుట్‌బాల్ పోటీలను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిలకించారు. ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీలను ఆయన స్వయంగా సందర్శించి క్రీడాకారులతో మాట్లాడి వారికి అభినందనలు తెలిపారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తుళ్లూరి బ్రహ్మయ్య, కోటా రాంబాబు, సోమిరెడ్డి, చీకటి కార్తీక్, గౌస్‌భాయ్‌లు ఉన్నారు.



## నాలుగోరోజుకు చేరిన కోలిండియా ఫుట్‌బాల్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



సింగరేణి కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో నాల్గవ రోజు కోలిండియా స్థాయి ఇంటర్ కంపెనీ ఫుట్‌బాల్ పోటీలు ఉత్కంఠంగా కొనసాగుతున్నాయి. జీఎం పర్సనల్ ఆనందరావు పాల్గొని మ్యాచ్‌ను తిలకించారు. క్రీడాకారులతో మాట్లాడారు. సింగరేణి వరెన్స్ ఎస్ఈసీఎల్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను ఆయన తిలకించారు. క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనపర్చినప్పుడే విజేతలుగా నిలుస్తారని అన్నారు. సింగరేణి క్రీడాకారుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## తిరుపతి మృతికి టీబీజీకేఎస్ నాయకుల సంతాపం

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు కొక్కుల తిరుపతి మృతికి కొత్తగూడెం ఏరియా నాయకులు సంతాపం తెలిపారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్మికుల సమస్యలను తన సమస్యలుగా భావించి పనిచేసే కార్మిక నాయకుడు లేని లోటును ఎవరు భర్తీ చేయలేరని అన్నారు. నివాళులర్పించిన వారిలో టీబీజీకేఎస్ నాయకులు చందర్, గోపు కుమారస్వామి, గౌస్, సత్తార్‌పాషా, మల్లారెడ్డి, కోటి, రజని, అంజద్‌పాషాలు ఉన్నారు.



# మరమ్మతులు పూర్తి అయిన పాఠశాలలకు రంగులు వేయించాలి: కలెక్టర్

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:* మన ఊరు మన బడి కార్యక్రమంలో మరమ్మతులు పూర్తి అయిన పాఠశాలలకు రంగులు వేసే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఊరు మన బడి,దళితబంధు పథకాలపై విద్యా, ఎస్సీ కార్పోరేషన్, ఇంజనీరింగ్ అధికారులు, దళితబంధు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 368 పాఠశాలలను మన ఊరు మనబడి కార్యక్రమానికి ఎంపిక చేశామని, వాటిలో 362 పాఠశాలల్లో పనులు ప్రారంభం అయ్యాయని, మిగిలిన 6 పనులను కూడా చేపట్టాలని అన్నారు. మరమ్మతులు పూర్తి అయిన 61 పాఠశాలలు రంగులు వేయడానికి సిద్దంగా ఉన్నాయని, ఇప్పటి వరకు 15 పాఠశాలలకు రంగులు వేయడం పూర్తి అయినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ముత్యం, డీఆర్డీవో మధుసూదన్‌రాజు, ఉద్యాన అధికారి మరియన్న, మైనార్టీ అధికారి సంజీవరావు, అధికారులు పాల్గొన్నారు.






## అన్ని పోలీస్ స్టేషన్లలో దివ్యాంగుల కోసం ప్రత్యేక వసతులు పూర్తి

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:* పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే దివ్యాంగుల కోసం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, సీఐ, డీఎస్పీ కార్యాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పోలీస్ అధికారులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలను తెలుపుకోవడానికి పోలీస్ స్టేషన్లలోకి, కార్యాలయాల్లోకి సులభంగా ప్రవేశించే విధంగా వీల్ చైర్స్, ర్యాంపులు లాంటి ఏరాప్రట్లనరు పూర్తి చేసినట్లు ఎస్పీ తెలియజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో దివ్యాంగుల దినోత్సవం

*చంద్రుగొండ, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



మండలంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహజంచారు. ఐఆర్ బంజర ఎంపీపీఎస్‌లో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంఈవో సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 30 మంది దివ్యాంగ పిల్లలు పాల్గొన్నారు. పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రసూల్, హెచ్‌ఎం ఆనంద్‌కుమార్, సేవా, సేవ్యా, దేవరాం, హరిలాల్, రవి, వెంకటరమణ, పీఈటీ ఎర్రబాబులు పాల్గొన్నారు.

## గరిమెళ్లపాడు నర్సరీని సందర్శించిన డీఆర్డీవో

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



గరిమెళ్లపాడు నర్సరీని డీఆర్డీవో మదుసూధన్‌రాజు సందర్శించారు. జిల్లా కేంద్ర నర్సరీగా తయారు చేసేందుకు ప్రతిపాదనలు సిద్దం చేయనున్నట్లు చెప్పారు. ఉద్యాన నర్సరీ, శిక్షణ కేంద్రాన్ని ఉద్యాన అధికారి మరియన్నతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 3 లక్షల పండ్ల మొక్కలు, అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు, పూల మొక్కలు అలంకరణ మొక్కలు మొదలైనవి నర్సరీల్లో పెంచేందుకు ప్రణాళికలు సిద్దం చేయనున్నట్లు చెప్పారు.

## పట్టాల జాప్యమే పోడు వివాదాలకు కారణం

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



పట్టాలు పంపిణీలో జాప్యం చేయడమే వల్లనే పోడు వివాదాలకు కారణం అవుతోందని, సర్వే ప్రక్రియను పునరుద్ధరించి పోడు సమస్యకు పరిష్కారం చూపాలని వామపక్ష కమ్యూనిస్టు పార్టీల జిల్లా నేతలు ఆరోపించారు. శనివారం స్థానిక శేషగిరి భవన్‌లో ఏర్పారటు చేసిన సమావేశంలో సాబీర్‌పాషా, అన్నవరపు కనకయ్య, కెచ్చెల రంగయ్య, ఆవునూరి మధు, విశ్వనాథంలు మాట్లాడుతూ... అనాదిగా పోడు సేఆగు చేసుకుంటున్న పేదలకు పట్టాల జారీ ప్రక్రియలో జరుగుతున్న జాప్యమే ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు వివాదాలకు ప్రధాన కారణమని అన్నారు. చంద్రుగొండ మండలం ఎర్రబోడులో జరిగిన ఎఫ్‌ఆర్‌వో హత్యఘటన, వలస ఆదివాసీలను గ్రామ బహిష్కరణ తీర్మానం, అటవీశాఖ జారీ చేసిన నోటీసులపై వారు స్పందించారు. ఆదివాసీలను గ్రామ బహిష్కరణ చేయడం చట్టవిరుద్ధమని అన్నారు. రాజ్యాంగంలోని 19వ ఆర్టికల్, 5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీలు ఎక్కడైనా జీవించే హక్కును కాలరాయడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గారాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాస్‌రెడ్డి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నాగేష్, భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర నిఘాతో మహిళలు, బాలికలకు భరోసా

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



జిల్లాలో షీటీమ్స్ నిరంతర నిఘాతో మహిళలకు, బాలికలకు భరోసా కల్పిస్తున్నామని, షీ టీమ్స్ ఆవశ్యకతను తెలియజేయడానికి జిల్లాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. మహిళలు, బాలికలు రక్షణ గురించి రాష్ట్రంలో పోలీస్ శాఖ తరపున షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 5 షీటీమ్స్ బృందాలను ఏర్పాటు చేసి బాల బాలికలకు, విద్యార్థిని, విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది జిల్లా షీటీమ్ బృందాలు కళాశాలలు, పాఠశాలలు, మహిళలు ఎక్కువగా పనిచేసే ప్రదేశాల్లో 135 అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆరు కేసులను నమోదు చేసినట్లు చెప్పారు. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు వెంటనే జిల్లా షీటీమ్స్ ఫోన్ నంబర్ 7901145721 నంబర్‌కు కాల్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా సందేశాన్ని పంపించి కానీ వెంటనే షీ టీమ్స్ సహాయం పొందాలని విజ్ఞప్తి చేశారు.



## సాహసబాలుడు మస్తాన్ వలీ

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*



జిల్లాలోని జూలూరుపాడులో సబ్బతి మంగాయమ్మ తన గృహం ఆవరణలో మొక్కలకు నీళ్లు పోస్తు ఉండగా దాదాపు ఇరవైకి పైగా కోతులు దండు ఆమెను చుట్టుముట్టి దాడి చేశాయి. గట్టిగా కేకలు వేయడంతో కొంతమంది పిల్లలు గోడకు అవతల ఆడుకుంటున్నారు. వీరిలో మస్తాన్ వలీ అనే బాలుడు ధైర్యంగా పరిగెత్తుకొని వచ్చి కర్రతో కోతులను తరిమికొట్టాడు. వృద్ధురాలిని ప్రాణాపాయం నుంచి కాపాడాడు. దీంతో సదరు బాలుడిని సాహస బాలుడిగా గుర్తించి డీడబ్ల్యూవో వరలక్ష్మి, డీపీఆర్‌వో శీలం శ్రీనివాస్‌లు బాలుడికి జ్ఞాపికను అందజేశారు.

## స్వర్ణకారులను ఆదుకోవాలి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:* స్వర్ణకారుల ఆతన్మత్యల వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని అందించారు. జిల్లా అధ్యక్షుడు నంగునూరు లక్ష్మీ నరసయ్య, ఉప్పల కాంతా రావు, శ్రీశైలం జయకుమార్, ఎలగందుల శంకర్, చిట్టిమల్ల చంద్రశేఖర్ చారీ, పోలోజు రాజశేఖరచారీ, ధర్మేందర్, అనీల్, జనార్ధన్, సదానందం, భాస్కర్, రాంబాబు, శ్రీను, కృష్ణ, మాధవాచారీలు పాల్గొన్నారు.



## భవిత పాఠశాలలో దివ్యాంగుల దినోత్సవం

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:* మున్సిపాలిటీ కార్యాలయం పక్కన ఉన్న పాల్వంచ భవిత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, ఎంఈవో శ్రీరాంమూర్తి, హెచ్‌ఎం రాజమౌళిలు పాల్గొని మాట్లాడారు. ఇన్ని సంవత్సరాల నుంచి ఇదే ఏరియాలో ఉంటున్న ఈ స్కూల్ గురించి తెలియలేదని, ఈ స్కూల్‌లో ఉన్న 15 మంది దివ్యాంగుల పిల్లల పట్ల వారు తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు. పాఠశాలకు కావాల్సిన అవసరాలను తాము తీరుస్తామని వర్తక సంఘం కన్వీనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంమూర్తి, హెచ్‌ఎం రాజమౌళి, టీచర్లు లక్ష్మీ, దుర్గ, జ్యోతి, కిషోర్‌కుమార్‌లు పాల్గొన్నారు.



# నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఐదుగురు మిలీషియా సభ్యుల అరెస్టు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్**



*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:* జిల్లాలోని చర్ల మండలం ఎర్రంపాడు అటవీ ప్రాంతంలో చర్ల పోలీసులు స్పెసల్ పార్టీ సిబ్బంది 81బీఎన్, 141 బీఎన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్‌లో ఐదుగురు నిషేదిత సీపీఐ మావోయిస్టు మిలీషియా సభ్యులను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. అరెస్టు అయిన వారిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వెమడ భీమయ్య, సోడియ మూయ, పోడియం అడమయ్య, పూనెం నాగేష్, మడకం నగేష్‌లు ఉన్నట్లు చెప్పారు. ఈ ఐదుగురు గత రెండు సంవత్సరాల కాలంగా నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ప్రజా విప్లవ సంఘంలో సభ్యులుగా పనిచేస్తూ తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల ప్రకారం చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. గతేడాది పీఎల్‌జీఏ వారోత్సవాల నేపద్యంలో కూంబింగ్‌కి వచ్చే భద్రతా బలగాలను హతమార్చాలని లక్ష్యంతో మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల ప్రకారం మిగతా మిలీషియా సభ్యులతో కలిసి చర్ల మండలం రామచంద్రాపురం సమీప అటవీ ప్రాంతంలో బూబిట్రాప్స్ ఏర్పాటు చేసిన సంఘటనలో పాల్గొన్నారన్నారు. ప్రస్తుతం మావోయిస్టు సిద్ధాంతాలపై ప్రజల్లో ఆదరణ లేకపోవడం వల్ల, ఈ సిద్దాంతాలు విజయం సాధించలేవనే నిర్ణయానికి వచ్చి ప్రశాంత జీవనం గడపాలని నిర్ణయించుకొని అనేక మంది మావోయిస్టు పార్టీనాయకులు, సభ్యులు పోలీసుల సేమక్షంలో లొంగిపోవడం జరుగుతుందని, మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చిన వారికి అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో ఓఎస్డీ సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ ఆకాంశ్ యాదవ్, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ అదనపు కమాండెంట్ కమల్ వీర్ యాదవ్, 81 బీఎన్ అదనపు కమాండెంట్, చర్ల సీఐ అశోక్ పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ నిర్మించరూ..?

**టాయిలెట్స్ లేక ఇబ్బందులు**

**విద్యార్థులకు తప్పని కష్టాలు**

**పట్టించుకోని అధికారులు**



*కరకగూడెం,ప్రభాతవార్త:* కరకగూడెం మండల కేంద్రంలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండకు వానకు ప్రయాణికుల ఓర్చుకోక తప్పడం లేదు. ప్రధానంగా టాయిలెట్ల సౌకర్యం లేక మహిళా ప్రయాణికులు అవస్తలు పడుతున్నారు. విద్యార్థులు ఎండలోనే నిరిక్షించాల్సి వస్తుంది. చట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎక్కడికైనా ప్రయాణం చేయాలంటే కరకగూడెం సెంటర్‌లోనే బస్సు ఎక్కాలి. ఆర్టీసి బస్సు కోసం రోడ్డుపైనే నిలబడాలి. బస్ షెల్టర్ లేక పోవడంతో అక్కడున్న చెట్లక్రింద. కిరాణాదుకాణాల ఎదుట ప్రయాణికులు నిల్చుని ఉంటున్నారు. మణుగూరు, భద్రాచలం వరంగల్, తదితర ప్రాంతాలకు వెళ్లేవారు బస్సులకోసం గంటలకొద్ది రొడ్డు పక్కనే వేచిఉండాల్సి వస్తుంది. కొద్దిపాటి వర్షం కురిసినా తలదాచుకునేందుకు చోటులేక లగేజీలు, పిల్లాపాపలతో తడవాల్సి వస్తుంది. అధికారులు ఇప్ప టికైనా స్పందించి బస్‌షెల్టర్ నిర్మించాలని వారు కోరుతున్నారు..

**కానరాని మరుగుదొడ్లు**

నిత్యం పదుల సంఖ్యలో ప్రయాణికులతో వివిధ పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారితో కరకగూడెం సెంటర్ కిటకిటలాడుతుంది. ప్రధానంగా మరుగుదొడ్డి సౌకర్యం లేక బస్సు కోసం వేచి ఉండే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళ ప్రయాణికుల బాధలు వర్ణణాతీతం. ఇప్పటికైన అధికారులు పంచాయితీ వారు పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని కోరుతున్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వవిప్ రేగా

*అశ్వాపురం,డిసెంబర్03,ప్రభాతవార్త.* మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి శనివారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరయ్యారు. మర్రి మల్లారెడ్డి-సంధ్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం మొండికుంటకు మంజూరు చేసిన డ్రైనేజి నిర్మాణం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్, మండల నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, చిలకా వెంకటరామయ్య, మొగిళ్ళ వీరారెడ్డి, గద్దల రామకృష్ణ, కోరెం రామారావు తదితరులు పాల్గొన్నారు.

**సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన తుళ్ళూరి**

మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి ఉమ్మడిఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య హాజరై మర్రి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్తినేని వాసు, జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్, పర్వత నరేష్ తదితరులున్నారు.



# సామూహిక వివాహాలు

**-దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో 18 జంటలకు పెళ్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:* మణుగూరు మండలం అన్నారం గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో దానధర్మ ట్రస్టు అధ్యక్షురాలు గంట రాధ ఆధ్వర్యంలో శనివారం 18 జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించారు. భాజభాజంత్రీలతో వేదపండితుల సమక్షంలో ఉదయం 8:53 నిమిషాలకు కళ్యాణాన్ని ప్రారంభించారు. దానధర్మ ట్రస్టు నిర్వహకులు ఆయా జంటలకు వివాహానికి అవసరమైన వస్త్రాలు, తాళి, మట్టెలు, ఇతర సామాగ్రి అందజేశారు. అనంతరం పెళ్లి చేసుకున్న జంటలకు వారి బంధువులు, ఆయా గ్రామ పెద్దలు, ట్రస్టు నిర్వహకులు అశీర్వదించారు. ఈ సామూహిక వివాహ మహోత్సవానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ట్రస్టు సభ్యులు సురేష్, సూర్య, జయపాల్‌రెడ్డి, అనిల్, వెంకట్, రమాదేవి, వీరన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు కలకలం

*కరకగూడెం,ప్రభాతవార్త:*




మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కరకగూడెం మండలంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు దర్శనమిచ్చాయి. నక్సలైట్లు నరహంతకులు కాదా.?అభివృద్ధి అడ్డుకోవడం నక్సలిజమా.?అంటూ మావోయిస్టు పార్టీకి సూటి ప్రశ్నలు సంధిస్తూ ఉన్న కరపత్రాలు కలకలం రేపుతున్నాయి. తుపాకీ గొట్టం ద్వార 50 ఏళ్లుగా సాధించింది ఏమిటని కరపత్రాల్లో పేర్కొన్నారు. అమాయక ప్రజలను పార్టీలో చేరమని ప్రోత్సహిస్తూ వారి జీవితాలతో మావోయిస్టులు చెలగాటమాడుతున్నారని. వారోత్సవాలు అంటే ప్రజల జీవితాలను నాశనం చేయడమే అంటూ. మావోయిస్టులు విధానలను, చర్యలను వివరిస్తూ కరపత్రాల్లో పేర్కొన్నారు. దీంతో స్థానికంగా ఈ కరపత్రాలు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి.

# ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి

*అశ్వాపురం,డిసెంబర్03,ప్రభాతవార్త.* డిసెంబర్ ఒకటవ తారీఖునాటికి 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు మండలంలోని అన్ని పోలింగ్‌కేంద్రాల వద్ద బూత్ లెవల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో చేపడుతున్న ఓటరునమోదు ప్రక్రియలో తమ ఆధార్ కార్డు, ఫోటోతో సంప్రదించి నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని వెంకటాపురం సర్పంచ్ మడకం సాధు, అశ్వాపురం ఉపసర్పంచ్ చందూలాల్ తెలిపారు. శనివారం వారు బూత్ లెవల్ అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గతంలో ఓటరు నమోదులో జరిగిన తప్పొప్పులను సరిచేసుకునేందుకు తగిన ఆధారాలు చూపించి సరిచేసుకునే వీలుందని, ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తెలిపారు. అశ్వాపురంలో జరిగిన కార్యక్రమంలో వార్డుసభ్యులు గాదె కేశవరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయకసంఘ సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో రోషన్ జన్మదిన వేడుకలు

*అశ్వాపురం,డిసెంబర్03,ప్రభాతవార్త.*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ తనయుడు రోషన్ జన్మదినవేడుకలను శనివారం మంచికంటినగర్‌లోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు, కో ఆప్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే ఖదీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. సీనియర్ సిటిజెన్ల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం తన అధృష్టంగా రోషన్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో చిట్టి మనోజ్, కంటెం నవీన్, లియోక్లబ్ సాయి, మహారాజ్, షారూఖ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:* మణుగూరు స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రంలో కార్పోరేట్ జ్యూయలరీ వ్యవస్థను కట్టడి చేయాలని, స్వర్ణ కారులకు తగిన న్యాయం చేయాలని కోరుతూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీయుడబ్ల్యుజే లక్ష్యం

**7న జరిగే ఖమ్మం నగర మహాసభను జయప్రదం చేయండి**

**టీయుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**




*ఖమ్మం, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సారధ్యంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్నారని టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినాఆరయణ అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన ఖమ్మం నగర జర్నలిస్టుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఖమ్మంలోని 5నియోజకవర్గాల కమిటీల ఏర్పాటు అనంతరం జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 7న ఖమ్మం నగర మహాసభలను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మహాసభను జయప్రదం చేయాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ప్రభుత్వం, మీడియా అకాడమీ, యూనియన్ సహకారంతో కరోనా బాధితులకు యూనియనకు అతీతంగా సహాయం అందించామని, వివిధ కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అండగా నలిచిన ఘనత తమ సంఘందే అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నత కోసం నిరంతరం పాటుపడే టీయుడబ్ల్యుజెను ఆదరించాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ నెల 7న జరిగే ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో యూనియన్ జిల్లా, నగర నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, చిర్రా రవి, రామ్‌శెట్టి విజేత, శెట్టి రజనీకాంత్, గుద్దేటి రమేష్‌బాబు, అమరవరపు కోటేశ్వరరావు, కొరకొప్పుల రాంబాబు, మందటి రమణ, రాఘవ, ముత్యాల కోటేశ్వరరావు, నాగరాజు, రాజేంద్రప్రసాద్, కెవి, టీఎస్ చక్రవర్తి, జానీపాషా, భాస్కర్, జగదీష్, మోహన్, యాదగిరి, జక్కుల వెంకటరమణ, పిన్నెల్లి శ్రీనివాసరావు, పిన్ని సత్యనారాయణ, సంతోష్, ఉత్కంఠం శ్రీనివాస్, గోపి, పురుషోత్తం, వెంకటరెడ్డి, జీవన్‌రెడ్డి, పానకాలరావు, ఏర్పుల నాగేశ్వరరావు, మెట్రో నాగేశ్వరరావు, నల్లమోతు శ్రీనివాస్, మందుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, హుస్సెన్, సతీషన, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కును యువత సద్వినియోగం చేసుకోవాలి

**-తహాసీల్దార్ ఉషా శారద**

*పినపాక ప్రభాతవార్త:*




భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు కొత్తగా ఓటు నమోదు చేసుకునే హక్కును కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని యువతీ యువకులు నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తహాసీల్దార్ ఉషాశారద శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తహాసీల్దార్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ కార్యక్రమం–2023 కార్యక్రమాన్ని, బూత్ లెవెల్ ప్రత్యేక శిబిరాన్ని శనివారం పరిశీలించారు. అనంతరం తహాశీల్దార్ మాట్లాడుతూ.. డిసెంబర్ 8 వరకు నూతన ఓటరు నమోదుకు, తొలగింపు, వ్యక్తిగత వివరాల మార్పునకు భారత ఎన్నికల కమిషన్ అందుబాటులో ఉంటుంది అని అన్నారు. ఈ అవకాశాన్ని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహాసీల్దార్ కార్యాలయ సిబ్బంది రమేష్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరిస్తే బొందపెడుతాం

**టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కేంద్ర దిష్టిబొమ్మ దగ్ధం**

**మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*



సింగరేణి సంస్థ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తే కార్మిక క్షేత్రంలో బీజేపీని బొందపెడుతామని టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధాల వల్ల సింగరేణి ప్రైవేటీకరణ జరుగుతుందని అందుకు వ్యతిరేకంగా కేంద్ర టీబీజీకేఎస్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల నుంచి సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉందన్నారు. లాభాలు గడిస్తున్న సింగరేణి సంస్థ చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, బానోతు కృష్ణ, వర్మ, సీహెచ్ అశోక్, అన్ని గనుల, డిపార్టుమెంట్ల ఫిట్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చర్ల మండలంలో దివ్యాంగుల దినోత్సవం

*చర్ల, ప్రభాతవార్త :*



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బవిత సెంటర్ కందునూరు హై స్కూల్‌లో ఐఈఆర్‌పీ పీ.సిద్దయ్య అధ్యక్షతన పిల్లలకు ఆటల పోటీలు, చిత్రలే ఖనం నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యవిభాగం నుండి డా.సత్యనారాయణ విచ్చేసి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చిత్రలేఖనం, ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ చైతన్య చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ప్రముఖ పాత్రికేయులు నరసింహామూర్తి దివ్యాంగుల హక్కులు, చట్టల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కదునూరు సర్పంచ్ కమల, ఉపాధ్యాయురాలు ఆర్.లత, లక్ష్మీ, దేవమణి, ఆర్.సుమలత, ఎస్ఎంసీ చైర్మన్ బాలకృష్ణ, సెక్రటరి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*

సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మణుగూరు మండల, పట్టణ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాల నుంచి సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సింగరేణి సంస్థను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, రమేష్, చంద్రకళ, బాబురావు, నయనారపు నాగేశ్వరరావు, హర్ష, రమణ, సృజన్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

*పినపాక ప్రభాతవార్త:*



డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో దివ్యాంగులైన పిల్లలకు ఆటల పోటీలను శనివారం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. దివ్యాంగులు తమకు ఉన్నా శారీరకు లోపాలను మరిచిపోయి ఆత్మవిశ్వాసముతో ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పి శ్యామ్‌నాయక్, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చురల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి గుంటూరు జిల్లాకు చెందిన తల్లపనేని వెంకటేశ్వర్లు, అనసూయ దంపతులు రూ.5వేలను దేవస్థాన అధికారులను అందజేశారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిదిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.




## అయ్యప్ప భక్తులకు శుభవార్త

**-శబరిమలకు ప్రత్యేక బస్సులు**

**-మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*



శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త చెప్పింది. శబరిమలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. మణుగూరు ఆర్టీసీ డిపో నుంచి శబరిమలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు పరిసర ప్రాంతాల నుంచి శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం మణుగూరు డిపో నుండి బస్సులను అద్దె ప్రాతిపదికన బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ నెల 31 తేదీ లోపు బుక్ చేసుకున్న వారికి పది శాతం రాయితీ లభిస్తుందన్నారు. శబరిమలలో దర్శనం సైతం ఆర్టీసీ వారిచే చేయించబడుతుందన్నారు. యాత్రకు బుక్ చేసుకున్న వాహనాల్లో మార్గ మధ్యలో వివిధ దేవాలయాలను సందర్శించుకోవచ్చు అన్నారు. ప్రతి బస్సులో ఇద్దరు వంట చేసేవారు, గురుస్వామికి, ఇద్దరు మణికంఠలకు ఉచితంగా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలు డిపోను సందర్శించి తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

## జీఎం ఆఫీసు వద్ద ఈపీ ఆపరేటర్ల ధర్నా

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*




సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓపెన్ కాస్ట్ గనుల్లో పని చేస్తున్న ఈపీ ఆపరేటర్ల దీర్ఘకాలిక సూటబుల్ జాబ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం మణుగూరు ఏరియా జీఎం ఆఫీసు వద్ద ఆపరేటర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఎస్వోటూజీఎం డి.లలిత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాస్, ఎస్.కుమారస్వామి, ఉస్సేన్‌ఖాన్, లక్ష్మీనారాయణ, కిషన్, జనార్ధన్, కిషోర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపల్లిలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో వైద్య సిబ్బంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత, రాంప్రసాద్, శైలజా, రోజా, రాధా తదితరులు పాల్గొన్నారు.



# ట్రాన్స్ మిషన్ బిల్డింగ్‌కు భూమిపూజ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 విస్తరణలో భాగంగా కొత్తగా నిర్మాణంలో ఉన్న ఆఫీస్ బిల్డింగ్ సమీపంలో శనివారం నూతన ట్రాన్స్ మిషన్ బిల్డింగ్ నిర్మాణానికి ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ట్రాన్స్ మిషన్ బిల్డింగ్‌ను రూ.1 కోటి 30 లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్నట్లు, ఈ నిర్మాణ పనులు హరిత కన్స్‌ట్రక్షన్స్‌కు చేపట్టిందన్నారు. 9 నెలల



వ్యవధిలో నిర్మాణం పూర్తి చేసి కంపెనీకి అప్పగించాలని నిర్మాణంలో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా ప్రణాళిక బద్ధంగా కంపెనీ నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. మణుగూరు ఏరియా పర్యవేక్షణలో పనులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు ఫిజిరాల్డ్, లక్ష్మీపతిగౌడ్, సలగల రమేష్, రాముడు, వీరభద్రుడు, లింగబాబు, రాజేంద్రప్రసాద్, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న దివ్యాంగులకు క్రీడా పోటీలు

**-మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 7న దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని సింగరేణి ఆధ్వర్యంలో పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు ఈ నెల 7న ఉదయం 10 గంటలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి వారిని ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మణుగూరు మండలంలోని దివ్యాంగుల పాఠశాలల విద్యార్థులు, ఇతర దివ్యాంగులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## మణుగూరు ఏరియాలో క్వార్టర్స్ కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శనివారం డిపెండెంట్ ఉద్యోగ నియామక అభ్యర్థులకు స్థానిక జీఎం కార్యాలయంలో క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సింగరేణి సంస్థ నిబంధనల మేరకు అర్హులైన డిపెండెంట్ ఉద్యోగ నియామక అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి క్వార్టర్స్ కేటాయించినట్లు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ సలగల రమేష్, రాజేంద్రప్రసాద్, టీబీజీకేఎస్ నాయకులు వర్మ, జూనియర్ అసిస్టెంట్ జి.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# వందల కోట్లతో అభివృద్ధి పనులు

**-ప్రభుత్వ విప్ రేగాకు**

**ప్రత్యేక కృతజ్ఞతలు**

**-మణుగూరు జడ్పీటీసీ**

**పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*

పినపాక నియోజకవర్గంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కనివిని ఎరుగని రీతిలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు నిధులు తీసుకువచ్చారన్నారు. ఆయన శనివారం




మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఏఒక్కరూ పినపాక అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వ విప్ రేగా ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే భారీ ఎత్తున నిధులు తీసుకువచ్చారని అన్నారు. మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించిన ఘనత ఎమ్మెల్యే రేగాకే దక్కుతుందన్నారు. పినపాక నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తున్న ఎమ్మెల్యే రేగాకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కత్తి రాము, రామిడి రామిరెడ్డి, జావీద్‌పాషా, గుడిపూడి కోటేశ్వరరావు, ఆర్.రామిరెడ్డి, ఆర్.వెంకటరెడ్డి, అడపా వెంకటేశ్వర్లు, హర్ష పాల్గొన్నారు.

## శ్రీరాముని ఆలయంలో పాయం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*

పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరు పట్టణంలోని శ్రీరాముని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన గీతా జయంతి వేడుకల్లో భాగంగా సీతారామ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పాయంను ఘనంగా సన్మానించారు. అనంతరం భగవద్గీత కంఠస్థ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పితాని రామసత్యనారాయణ, మాటపర్తి సాయిబాబు, నెట్టం రాధాకృష్ణ, సామా శ్రీనివాసరెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కటుకూరి శ్రీను, దొడ్డపనేని మధు, జి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



## సమస్యలే ఎజెండాగా పాదయాత్ర

**-మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సమాజిక కార్యకర్త కర్నే రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*



మణుగూరు మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలే ఎజెండగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నే రవి అన్నారు. శనివారం 3వ రోజు పాదయాత్రలో భాగంగా రాజుపేట, పీకే-1 ఇంక్లైన్ సెంటర్ తదితర ప్రాంతాల్లో వారు పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో రాజుపేట, పీకే-1 సెంటర్ ప్రాంతాలు సమస్యలకు పుట్టినిల్లుగా తయారు అయ్యాయన్నారు. మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీగా మార్చాలని, 100 రోజుల పని కల్పించాలని, ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారని అన్నారు. నాగార్జునరెడ్డి, బండి జగదీష్, రమేష్, నగేష్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో దివ్యాంగులకు క్రీడా పోటీల నిర్వహణ





ఇల్లెందు, ప్రభాతవార్త : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఇల్లెందు ఏరియాలో శనివారం దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్, ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా ఇల్లెందు జేకే కాలనీలో సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, సేవా అధ్యక్షురాలు జి.మధురవాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ దివ్యాంగులు, అంగవైకల్యాన్ని అధిగమించి అన్ని రంగాలలో వృత్తి నైపుణ్యత సాధించి ప్రతిభావంతులుగా రానిస్తున్నారని తెలిపారు. తదుపరి సేవాధ్యక్షురాలు జి.మధురవాణి మాట్లాడుతూ సింగరేణి సంస్థ దివ్యాంగులకు క్రీడా పోటీలను నిర్వహించి వారిలో మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో భాగంగా వారికి సైకిల్ రెస్బాల్ ఇన్ ద బాస్కెట్, టీని కోయిట్ త్రో బాల్, రన్నింగ్ రేస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారితో పాటు, క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ జి.శ్రీహరి, పి.కృష్ణ, ఎంటి పర్సనల్ సాయిస్వరూప్, సేవా సెక్రటరీ కె.విజయ, ప్రమరీస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సంగాల సుధాకర్, క్రీడా ఉపాధ్యాయులు వీరభద్రయ్య, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రూప్-4 అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**- ఈ నెల 12 వరకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు- సేవా భావంతో మరిన్ని పనులు**



ఇల్లెందు, ప్రభాతవార్త : హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడేళ్లుగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఫౌండేషన్ అధ్యక్షురాలు సిలివేరి అనిత, పరుచూరి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరిప్రియ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడారు. హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో భోజన సదుపాయం, పోలీసు రిక్రూట్ మెంట్ సమయంలో రాత పరీక్షకు అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు, భద్రాచలంలో గోదావరి వరద బాధితులకు కూడా భోజనాన్ని పంపిణీ చేశామన్నారు. పోలీసు రాత పరీక్షలో వంద మందికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇస్తే 74 మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు. అదే స్ఫూర్తితో టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్ ఉద్యోగాలకు ప్రభుత్వం 9168 ఉద్యోగాలకు ప్రకటన విడుదల చేసిందని, ఇల్లెందు ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం కావడం, అభ్యర్థులు పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించి శిక్షణ పొందే పరిస్థితి లేక పోవడంతో ఈ ఉద్యోగ అభ్యర్థులకు కూడా హరిప్రియ ఫౌండేషన్ ద్వారా మళ్లీ ఉచిత శిక్షణను మంచి ప్రావీణ్యత కలిగిన శిక్షకులను ఎంపిక చేసిన శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఉచిత శిక్షణ పొందే అభ్యర్థులు హరిప్రియ ఫౌండేషన్ తయారీ చేసిన నమూనా దరఖాస్తులో వివరాలు నింపి క్యాంపు కార్యాలయంలో ఈనెల 12 వరకు అందజేస్తే, తదుపరి శిక్షణ ఇచ్చే తేదీని ప్రకటిస్తామన్నారు. ఈ అవకాశాన్ని గ్రూప్స్‌కు హాజరయ్యే అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు జేకే శ్రీనివాస్, సిలివేరి సత్యనారాయణ, కేవీ కృష్ణారావు, మహేందర్, గిన్నారపు రాజేష్, మురళి తివారి పాల్గొన్నారు.

# సంధాని మృతి పార్టీకి, ప్రజలకు తీరనిలోటు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: గుండాల ఎంపీటీసీ, మమబూబాబాద్ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సంధాని అకాల మృతితో తెదేపా పార్టీకి, ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటని మహబూబాబాద్‌పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి రాంచందరర్రావు, రాష్ట్ర పార్టీ నాయకులు పారుపల్లి, సురేశ్; ఇల్లెందు మున్సిపాలిటీ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, వివిద పార్టీల నాయకులు అభిప్రాయపడ్డారు. శనివారం పట్టణంలోని ముసాఫీర్ ఖానాలో సంధాని సంస్మరణ సభను మహబూబాబాద్ పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు ముద్రగడ వంశీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలే పరమావధిగా ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తీర్చే గొప్పమానవత్వం కలిగిన వ్యక్తి సంధాని అన్నారు. ఎవ్వరికి ఆపద ఉన్నా నేనున్నానంటూ ముందుండి మనోధైర్యాన్ని నింపేవాడని అన్నారు. గుండాలతో పాలు ఇల్లెందు ప్రాంతంలో సైతం మంచి పేరుప్రఖ్యాతలను సంధాని సంపాదించుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో గుండాల లాంటి మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంల సంధాని పాత్ర ఎంతో కీలకమన్నారు. ముఖ్యమంత్రిని సైతం గుండాలకు తీసుకువచ్చే కార్యక్రమంల సంధాని కీలకభూమిక పోషించడంతో పాటు ఆ ప్రాంత అభివృద్ధికై ముఖ్యమంత్రి, తదితర మంత్రులతో మాట్లాడి గుండాలకు రహదారి నిర్మాణంలో సంధాని పాత్ర ఉందన్నారు. అటువంటి నేత అకాల మరణంతో ఇటు పార్టీ, అటు ప్రజలకు ఎంతో తీరని నష్టం వాటిల్లిందని అన్నారు. సంధాని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిన వ్యక్తపరిచారు. ఈసందర్భంగా సంధాని చిత్రపటానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ ఆజామ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేశ్‌బాబు, మహబూబాబాద్ టిడిపి ఇంచార్జ్ భూక్యా సునీఈత మంగిలాల్, పట్టణ కార్యదర్శి పాలముల బాలకృష్ణ, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఎన్డీ, ప్రజాపందా పార్టీలకు చెందిన సుదర్శన్‌కోరి, కె.సారయ్య, ఎస్.ఏ.నభి, తుపాకుల నాగేశ్వర్‌రావు, ఆర్ఎస్.బోస్, మోకాళ్ళ రమేశ్, అయ్యోరి నాగరాజు, హైమద్, టీఎన్ఎస్ఎఫ్ రత్నాకర్, గోపాలకృష్ణ, నవీన్, వినీత్, రాజేశ్, రాకేశ్, కారు నర్సయ్య, గౌస్, మస్తాన్, సల్మాన్, యాదన్న, యాకూబ్‌షావళి, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్టూలో చేరిన సింగరేణి అద్దెవాహన డ్రైవర్లు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియాలోగల అద్దెవాహనాలను నడిపే 60 మంది డ్రైవర్లు సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అనుబంధ ఇఫ్టూ యూనియన్‌లో చేరారని ఆ సంఘం రాష్ట్రఅధ్యక్షులు షేక్.యాకూబ్‌షావలి తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో సంఘంలో చేరిన కార్మికులకు సంఘం కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణిలోని కాంట్రాక్టు కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించడంలో ఇఫ్టూ కీలక భూమిక పోషించిందన్నారు. అంతే కాకుండా కార్మికులకు హక్కులను సాధించిపెట్టిందని అందుకు నిదర్శనమే గతంలో అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ. 40 రోజువారి వేతన ఉండేదని ఇప్పుడది రూ.477 అయ్యిందని గుర్తు చేశారు. సింగరేణి కాంట్రాక్టు డ్రైవర్లు తమ పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక యూనియన్ ఇఫ్టూ అని భావించి సంఘంలో చేరడం శుభపరిణామమన్నారు. సింగరేణిలోని వివిధ విభాగాల్లో అద్దెవాహన డ్రైవర్లు మొత్తం 60మంది యూనియన్‌లో చేరడం జరిగిందన్నారు. యజమానులు సైతం యూనియన్‌కు సహాయసహకా రాలను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటేశ్వర్లు, ఎల్.రమేష్, రాజేశ్; శివ, శ్రీధర్, శివ, తిరుపతి, బాలాజీ, లక్ష్మణ్‌రావు, గోపి, సమీర్, అశోక్, ఉన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం



టేకులపల్లి, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండల కోఆర్డీనేటర్ జాటోత్ రవిందర్‌బాబు, నిరోజా,శారధల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి రాంసింగ్ మాట్లాడుతూ సమాజంలో ప్రత్యేక ప్రతిభావంతులను చిన్న చూపు చూడకూడదని, దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో ముందుకు పోవాలని ,విభిన్న ప్రతిభావంతుల్లో దాగి ఉన్న ప్రతిభాను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు.ఆనంతరం ముగ్గుల పోటిలు, రన్నింగ్, మ్యూజికల్, చైర్స్ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం భద్రు,పాఠశాల హెచ్ఎం లక్ష్మా,విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హై జంప్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన కళాశాల విద్యార్థిని



టేకులపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాల టేకులపల్లిలో చదువుతున్న విద్యార్థిని జోగ సుశీల పాల్వంచ మండలంలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి 6వ సొసైటి లీగ్ ఆటల పోటిలో పాల్గొని హైజంప్‌లో రజత పథకాన్ని సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థినికి కళాశాల ప్రిన్సిపాల్ సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి. కృష్ణకుమారి, బసవమ్మ, సత్యవతి, వేణుగోపాల్, ముంతాజ్ అలీ, యాకూబ్, వరలక్ష్మి, శ్రీనివాసరావు, కృష్ణమోహన్, ఉషశ్రీ, సృజన, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో నేడు మహాపడిపూజ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు పట్టణంలోని జేకే కాలనీలోగల శ్రీ హరిహర క్షేత్రంలో అయ్యప్పస్వామి వారి మహాపడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చనున్నట్లు ఆలయ ఛైర్మెన్ కొప్పు రావూరి భాస్కర్‌రావు తెలిపారు. శనివారం మాట్లా డుతూ అయ్యప్పస్వామి వారి మహాపడి పూజ కార్యక్రమంలో ఉదయం 10గంటలకు శ్రీ హరిహర క్షేత్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాపడి పూజ కార్యక్రమానికి అయ్యప్ప మాలధారులు, వారి కుటుంబ సభ్యులు, సివిల్ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్పస్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేశామని భక్తులు స్వామివారి అన్నప్రసాదములను స్వీకరించాలని పేర్కొన్నారు.

## పేటలో గీతా జయంతి ఉత్సవాలు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**
వికాస తరంగణి ఆధ్వర్యంలో శనివారం పేటలో గీతా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. స్థానిక కెమిలాయిడ్స్ వద్ద గల తపోవనంలో వికాస తరంగణి అధ్యక్షులు వేలూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భక్తులకు గీతా సారాంశాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ పవిత్ర గంధం భగవద్గీత అని అన్నారు. శ్రీకృష్ణుడు అర్జునిడికి కర్తవ్య నిర్వహణ ఎట్లాచేయాలో తెలియక తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించినటువంటి మహోపదేశం అని అన్నారు. అనంతరం శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి సభ్యులు వేణుగోపాల్, రామానుజం, రాజేశ్వరావు, రామకృష్ణ, దండు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో వెళ్తున్న బస్సు బోల్తా





**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**
కళాశాల విద్యార్థులతో వెళ్తున్న బస్సు బోల్తా పడిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. సత్తుపల్లికి చెందిన గీతాంజలి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఓ ప్రైవేట్ బస్‌లో విహార యాత్రకు ఎపిలోని కడియం ప్రాంతానికి బయలు దేరారు. అశ్వారావుపేట సరిహద్దు ప్రాంతం కావడంతో ప్రధాన రహదారిలో కాకుండా పాపిడిగూడెం మీదుగా వెళ్తున్న క్రమంలో మంచు బాగా ఉండటంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పాపిడిగూడెం గ్రామ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. ఆ సమయంలో బస్సులో దాదాపు 40 మంది ఉండగా 12మంది విద్యార్థులకు గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహకారంతో క్షతగాత్రులను అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు.

## పేటలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**



మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో పాఠశాల నుండి ప్రధాన సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలంలోని దివ్యాంగుల పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, డిప్యూటి తహశీల్దార్ సుచిత్రలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ



వైకల్యం అనేది శరీరానికే గాని మనస్సుకి కాదని కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకో వచ్చని అన్నారు. ఎందరో దివ్యాంగులు దేశంలో జిల్లా కలెక్టర్‌లుగా రాణిస్తున్నారన్నారు. ప్రభుత్వం నుండి దివ్యాంగులకు ఉపకరణాలు, ఇతర పథకాలు అందజేస్తుందని అన్నారు. అనంతరం దివ్యాంగులకు జవహర్ విద్యాలయ చైర్మన్ ఎస్ రామారావు జ్ఞాపకార్థం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5న కొత్తలింగాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కామేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**
కొత్తలింగాలలో ఈ నెల 5న ఉదయం 10:30గంటలకు కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, సీఈవో గాదె నాగయ్య శనివారం తెలిపారు. పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అదికారులు, రైతు సమన్వయ సమితి సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జాతీయ ఓటరు నమోదు కార్యక్రమం

**కామేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**
ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, ఓటు ద్వారా మంచి ప్రజాస్వామ్య దేశాన్ని రూపొందించవచ్చునని కామేపల్లి తహాశీల్దార్ కె రవికుమార్ తెలిపారు. శనివారం తహాశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల నమోదు కార్యక్రమం వివరాలు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని భారత ఎన్నికల ఓటరుగా నమోదు చేసుకోవాలని భరత ఎన్నికల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. డిసెంబర్ ఈ నెల 4వ తేదీన ప్రత్యేక డ్రైవ్ పెట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం–6ను పూర్తి చేసి బూత్ స్థాయి అధికారికి ఇవ్వాలని సూచించారు. అయితే ఈసారి 17సంవత్సరాలు నిండిన వారు కూడా ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. కానీ ఓటు మాత్రం 18సంవత్సరాలు పూర్తి అయితేనే వేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ధరఖాస్తు ఫారంతో పాటు 2పాస్ ఫోటోలు, వయస్సు దృవీకరణ కోసం 10వతరగతి మెమో, చదువుకొని వాళ్ళు ఆధార్ కార్డు లేదా నివాస దృవీకరణ పత్రం అందజేయాల్సి ఉంటుందని తెలిపారు

## శివుడికి నిల్వ నీడ కల్పించండి

**తిరుమలాయపాలెం,డిసెంబర్ 3, ప్రభాతవార్త :**
ముల్లోకాలను పాలించే దేవదేవుడు శివుడికి నిలువ నీడ కల్పించాలని కాకరవాయి ఉప సర్పంచ్ అన్నం లింగారెడ్డి శనివారం కోరారు. కాకరవాయి గ్రామ సమీపంలో ఉన్న పెద్దబోడు గుట్టమద మూడు శివలింగాలతో వెలిసిన దేవదేవుడు శివుడు రూపాన్ని నిదర్శనమైన శివలింగం గుర్తించిన స్దానికులు మూడు సంవత్సరాల నుంచి ప్రతి శివరాత్రి సమయంలో అక్కడ పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. కాకరవాయి గ్రామ పరిసర ప్రాంతాల అయ్యప్ప భక్తులు పెద్దబోడు గుట్టపై శనివారం శివలింగం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి భజన అన్నదానం నిర్వహించారు. కాకరవాయి సమీపంలో విశాలవంతమైన వరిపంటతో పాటు వివిధ పంటలతో పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండే ప్రాంతంలో ఉన్న పెద్దబోడు గుట్టపై శివలింగం ప్రత్యక్షమవడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని భక్తులు అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు రైతులు వ్యాపారస్తులు, ప్రజాప్రతనిదులు, అధికారులు విరాళాలు అందించి గుడి నిర్మాణానికి సహకరించాలని వారితో పాటు స్దానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శివగుడి నిర్మాణానికి ఆర్దికంగా సహాయం చేయాలని గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులైన గురుస్వామి శ్రీధర్, ఎంపీటీసీ శంకర్, ఉప సర్పంచ్ శ్రీను, డా॥ బాబుస్వామి, కాకరవాయి ఉప సర్పంచ్ అన్నం లింగారెడ్డి, గ్రామ పెద్దలు, బండారు భద్రయ్య, నల్లగట్టు పరుశురాం, కొత్తపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ముచ్చర్లలో ఉచిత మెగా వైద్య శిబిరం

**కామేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం ముచ్చర్లలో ఆదివారం ఉదయం 9గంల నుండి మధ్యాహ్నాం 3గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం ఇమెజ్ హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో చాతినొప్పి, గుండెవైపల్యం, యాంజియోప్లాస్టీ, పోస్ట్ బైపాస్ సర్జరీ, రక్తపోటు, మధుమోహం వ్యాధులపై అవగాహనతో పాటు పేషెంట్లకు తగిన సూచనలు చేయడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం కొరకు పూర్తి స్దాయి వైద్య నిపుణలు పాల్గొంటారని తెలిపారు. వైద్య శిబిరాన్ని డా॥ కార్తీక తుమ్మల పర్యవేక్షణలో వైద్య బృందం పాల్గొంటుందని తెలిపారు.




## ప్రత్యేక అవసరాల పిల్లలకు క్రీడా పోటీలు



**దమ్మపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**
ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలబాలికలకు ఆటల పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, పింఛను వస్తున్నాయో లేదో తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఆటల పోటీల్లో పాల్గొన్నవారికి బహుమతులు అందజేశారు. అదే విధంగా అర్హులైన దివ్యాంగ బాలబాలికలకు ఉపకరనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని లక్ష్మి, ఎపిఎం నాగేశ్వరావు, ఐఇఆర్‌పి సంతోష్, నాగలక్ష్మి, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు హక్కు నమోదు చేసుకోవాలి





**దమ్మపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**
2023 జనవరి 1నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు హక్కు నమోదు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఓటర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఓటుహక్కువజ్రాయుదం లాంటిదని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఓటుహక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వామి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మల్కారం పంచాయతీలో గ్రామసభ

**దమ్మపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మల్కారం గ్రామ పంచాయతీలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ రూప్‌సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని, తప్పులను సవరించుకోవాలని, కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా గర్భిణీలకు, చిన్న పిల్లలకు వ్యాక్సినేన్‌లు వేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్‌కె సయ్యద్ జాన్, పీసా చట్టం అధ్యక్షుడు సున్నం నాగేంద్రరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల బంధు ఇవ్వాలి

## -పెన్షన్‌లు రెట్టింపు చేయాలి

## -అధ్యక్షులు బానోతు మల్సూరు

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 3*

దివ్యాంగుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకునే క్రమంలో దివ్యాంగుల బంధు ఇవ్వాలని మండల దివ్యాంగుల సంఘ అధ్యక్షులు బానోతు మల్సూరు, ఉపాధ్యక్షురాలు నాజీలు డిమాండ్ చేసారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్బంగా కారేపల్లిలో గల అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం మండల దివ్యాంగుల కమిటి ఆధ్వర్యంలో కేక్‌కట చేసి స్వీట్లను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుతున్న క్రమంలో ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్ కుటుంబాల పోషణకు సరిపోవడం లేదని రూ. 6016లకు పెంచాలని కోరారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటుచేయడంతోపాటు ప్రజాప్రతినిదులుగా కొన్ని అవకాశాలు కల్పిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్ శాతం కూడా 6కు పెంచాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఇతర వర్గాలకు కల్పిస్తున్న క్రమంలో మండలాల వారీగా దివ్యాంగుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని



కోరారు. దివ్యాంగులు నివసిస్తున్న ప్రాంతాల్లో వారి కుటుంబాలకు మౌలిక సదుపాయాలని ఆయా పాలక వర్గాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన నాగేశ్వరరావు, మద్దిబోయిన మల్లేష్, బానోతు సురేష్, బానోతు వసంత,ఆంగోతు సురేష్, తేజావత్ భారతి, సపావట్‌శ్రీను, దారావత్ చంద్రమ్మ, సుమతి,చంద్రిక పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిపై క్రిమినల్ కేసు

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 3*

సింగరేణి పంచాయతీలో గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి సిద్దిక్ మియాపై లోకాయుక్త ఆదేశాల మేరకు ఎంపిడివో చంద్రశేఖర్ శనివారం పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేసారు. దీనికి సంబందించి ఎంపిడివో కార్యాలయంలో విలేకరులతో ఎంపిడివో మాటా ్లడుతూ 2016-19 సంవత్సరాల కాలంలో కారేపల్లి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సిద్దిక్ మియా ఇంటిపన్నుల వసూళ్లకు సంబందించి సుమారు రూ. 96వేలకు పైగా జమ చేయలేదని ఆరోపిస్తూ గతంలో వార్డు సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ జరిగిందన్నారు. ఈ క్రమంలో ఆ పైకాన్ని రికవరీ చేసినట్లు చెప్పారు. కాగా నిధుల దుర్వినియోగంపై లోకాయుక్తలో వచ్చిన పిర్యాదు మేరకు విచారణ నిర్వహించారు. సంబంధిత కార్యదర్శిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎంపిడివోకు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు చెప్పారు అదేవిధంగా మండలంలో పోడు భూములకు సంబందించి దళారుల మాట విని మోస పోవద్దని గిరిజన రైతులకు సూచించారు. ఇటీవల మండలానికి సంబందించి పోడు సాగుదారులు 3300 మంది రైతులకు సంబందించి నిర్వహించిన సర్వే పారదర్శకంగా ఉందని



తెలిపారు గ్రామసభల ద్వారా చేసిన తీర్మానాలను ఎస్‌డిఎల్‌సి కమిటికి పంపినట్లు చెప్పారు. కొందరు దళారులు ఆర్ ఓ ఆర్ పట్టాల విషయంలో మోసగించే ప్రయత్నాలుచేస్తున్నట్లు దృష్టికి వచ్చిందని ఆర్ ఓ ఆర్ నిబంధనల ప్రకారమే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

# చదువుకు పేదరికం అడ్డుకాదు: కమీషనర్ అనిత

*వైరా,డిశెంబర్03,ప్రభాతవార్త:*

వైరాలో తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన తోటపల్లి రమ్యకు రూ.20వేలు వైరా మున్సిపాలిటీ చైర్మన్ అనిత చేతుల మీదుగా అందించారు. వైరాలో తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి మెడికల్ సీటు సాధించిన సందర్భంగా పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు పరిశ పుల్లయ్య రమ్యకు రూ.20వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైరా మున్సిపాలిటీ కమీషనర్



అనితను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ పట్టుదలతో కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చుని, చదువుకు పేదరికం అడ్డుకాదని అన్నారు. ప్రతిఒక్కరూ ఒక ఆశయంతో సాధించాలి అనే పట్టుదలతో ముందుకు పోతూ చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. నేను ప్రభుత్వ విద్యాసంస్థలో సాధించడం జరిగింది. రమ్య పట్టుదలతో చదవడం వలనే మెడికల్ సీటు సాధించడం జరిగింది. ప్రతిఒక్కరూ రమ్య లా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీఠ వేస్తుంది. ప్రస్తుతం మెడికల్ సీట్లు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమా, ఏనుగు వెంకటేశ్వరరావు, సోమయ్య, సామాని, హరిత, లీలావతి, యామాల గోపాలరావు, దివ్య శిరీష, కమల, అనూష తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

*వైరా,డిశెంబర్03,ప్రభాతవార్త:*

వైరా స్థానిక ప్రాధమికోన్నత బాలికల పాఠశాలలో హెడ్ మాస్టర్ నాగబత్తిని స్వప్న అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దివ్యాంగుల చట్టాలను పక్కాగా అమలు చేయాలని మనిషిని చూడాలి గాని, మనిషిలోని అవిటితనాన్ని కాదని, కళ్ళకు ఏది అడ్డుకాదని, ఆత్మస్థైర్యమే అన్నింటికి మార్గమని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మున్సిపాలిటీ చైరనమన్ సూతకాని జైపాల్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. సమాజంలో అత్యంత వివక్షతకు అపహాస్యాలకు అవమానాలకు అన్యాయాలకు పీడనకు గురయ్యే వారు దివ్యాంగులేనని వారికి సాంఘిక న్యాయం ఆర్ధిక అభివృద్ధి రాజకీయ చైతన్యం మానసిక వికాసం ప్రగతి చెందేలా తగిన విధానాల




రూపకల్పని చేయాలని అన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 30 మంది దివ్యాంగులకు స్టీల్ వాటర్ బాటిల్స్‌తోపాటుగా ట్రైసైకిల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సిఎంవో రాజశేఖర్, ఏఎంవో రవికుమార్, విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వైరా మున్సిపాల్ అసిస్టెంట్ కమీషనర్ అనిత, తహశీల్దార్ అరుణ, ఎంపిడివో రమాదేవి, జెడ్పిటిసి కనకదుర్గ, ఎంపిపి పావని, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి



సీతారాములు, లయన్స్ అధ్యక్షులు ప్రతినిధులు చింతోజు నాగేశ్వరరావు, మన్నేపల్లి ప్రదీప్, మన్నేపల్లి కల్ప, వుంద్రు శ్యామ్‌బాబు, నంబూరి మధు, పెనుగొండ ఉపేంద్రరావు, వై.బుచ్చిరామారావు, కొణతాలపల్లి సుబ్బారావు, రామకృష్ణ, గజ్జల కృష్ణమూరినత, హైస్కూల్ హెచ్ఎం శాంతకుమారి, పిఎస్ ఉపాధ్యాయులు ఉపేందర్, రూప, డి.సత్యనారాయణ, ఎంఆర్‌సి బృందం, ఉపాధ్యాయులు రవి, అజిత తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పాలన



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 3*

గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావులు అన్నారు. సింగరేణి మండలం పేరుపల్లి పంచాయతీ పరిధిలో బిసి, యాదవ కాలనీలో రూ. 5లక్షల జిల్లా పరిషత్‌నిధులతో శనివారం సిసి నిర్మాణప పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళికాబద్దంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రతి పంచాయతీలో వైకుంఠదామం, డింపింగ్‌యార్డు,పల్లె ప్రకృతివనంతో పాటు ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాబోయే రెండేళ్లలో మండలంలోని అన్ని పంచాయతీల్లో సిసి రహదారుల నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. అదేవిధంగా మండలంలో రైతులకు తగు సూచనలు అందించే క్రమంలో రైతువేదికలు పనిచస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుడిగె ప్రభాకర్, ఎండి మౌలాలి, శివరాత్రి అచ్చయ్య, అజ్మీర విజయ్‌భాస్కర్, కొప్పుల రామకృష్ణ, పెదబోయిన సురేష్, వెంకటలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి నిరంజన్, కాంట్రాక్టర్ తాతా వెంకటేశ్వర్లు, గ్రామస్తులు బండారి రమేష్, జక్కుల వీరమల్లయ్య, కాటంరాజు, ముత్తయ్య, కిరణ్, వెంకన్న పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా పంచాయతీ అభివృద్ధి : సర్పంచ్



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 3*

రాజకీయాలకు అతీతంగా పంచాయతీలో మౌలిక సదుపాయాలు లక్ష్యంగా అందరూ సహకరించాలని ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతుబన్సీలాల్ అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో సర్పంచ్ మాట్లాడుతూ సింగరేణి ప్రబావిత గ్రామమైనా ఉసిరికాయపల్లి పంచాయతీ అభివృద్ధికి కాలరీస్ సంస్థ ద్వారా నిధులు వచ్చే విధంగా అందరూ సహకరించాలని కోరారు. పంచాయతీ అభివృద్ధిలో ప్రధానంగా వివిధ వర్గాల సలహాలు,సూచనలు స్వీకరించి దానికి అనుగుణంగా పనిచేదా ్దమన్నారు. ఉసిరికాయలపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సోలార్‌ప్లాంటు ద్వారా గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటుచేయాలని అందుకు గాను సింగరేణి అ ది. కా ం ు ల తో చర్చించనున్నట్లు చెప్పారు. పంచాయతీకి విద్యుత్ బిల్లుల భారం అదికంగా మారిందని ఇటీవల సింరేణి సంస్థ 20 సోలార్ లైట్లను అందజేసారని, మరో 100 లైట్లు అందజేస్తే ప్రజల ఇబ్బందులు తొలగుతాయన్నారు అదేవిదంగా కోటమైసమ్మ ఆర్చి నుండి సీతారాంపురం వరకు బిటి రోడ్డు పనులు ఆదివారం ప్రారంభించటం జరుగుతుందన్నారు. గ్రామంలోని శ్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం, పురాతన డొంక దారి మరమ్మత్తులు చేయడం కోసం గ్రామసభ తీరా ్మనం ఆమోదించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మూడు జ్యోతిమోహన్, కార్యదర్శి గుగులోతు రవి, పీసా అధ్యక్ష కార్యదర్శులు దారావత కార్తీక్, సక్రు, గ్రామపెద్దలు రెడ్డబోయిన జగ్గయ్య,జాల సాంబ,ఇస్లావత్ శంకర్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వికలాంగులను ఆదరించాలి

**- ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అడవిమల్లేలలో న్యాయ విజ్ఞాన సదస్సు**
**- విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**
**- సత్తుపల్లి మండల న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి పి. అరుణకుమారి**

*పెనుబల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు వికలాంగులను ప్రేమించాలని, ఆదరించాలని, గౌరవించాలని సత్తుపల్లి మండల న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి పి. అరుణకుమారి అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల స్కూల్, కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్



జడ్జి అరుణకుమారి మాట్లాడుతూ పిల్లందరూ మంచిగా చదువుకోవాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరికి నిజ జీవితంలో చట్టాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు ఫోక్సో చట్టం గురించి తెలిపారు. అనంతరం స్కూల్ రిజిస్టర్లను పరిశీలించి, స్కూల్లో ఉన్న డైనింగ్ హాల్, గార్మెంట్రీ గదులు, మంచినీటి సౌకర్యం, తరగతి గదులు, బాత్రూం గదులు ప్రత్యక్షంగా పరిశీలించారు. అన్ని గదులలో వెలుతురు,



లైట్లు, ఫ్యాన్లు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. పిల్లలకు అందిస్తున్న మంచినీటి సౌకర్యం, మినరల్ వాటర్ ప్లాంట్‌ను, డైనింగ్ హాల్‌ను, వంటగదులను పరిశీలించారు. కూరగాయలు స్టాక్ రూం అన్ని తిరిగి పరిశీలించారు. స్కూల్ పరిశుభ్రత గురించి తగు సూచనలు చేశారు. తరగతి గదిలోకి వెళ్ళి పిల్లల నుండి వారికి అందుతున్న టిఫిన్లు, భోజన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు.

కుప్పెనకుంట్లలో...

మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామంలోగల మహాత్మాఫూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన వర్గాల బాలుర, బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను జడ్జి ఆకస్మికంగా సందర్శించారు. స్కూల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ పరిశుభ్రత, తరగతి గదిలో పరిశుభ్రతను పరిశీలించారు. పిల్లలకు పెడుతున్న రైస్ గురించి తగు సూచనలు చేశారు. స్కూల్లో ఉన్న బాత్రూంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడవిమల్లేల స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, కుప్పెనకుంట్ల స్కూల్ ప్రిన్సిపాల్



సురేష్, బాలికల ప్రిన్సిపల్ మంజుల, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాప్రస్థాన నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

*కల్లూరు, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

కల్లూరు ఆర్యవైశ్య వెల్ఫేర్ సొసైటి (కల్లూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుమారు 15 లక్షల రూపాయలతో విలువైన మహాప్రస్థాన వాహనాన్ని, 108, ప్రస్థానం వాహనం నిలుపు షెడ్డును శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి తరువాత అత్యధిక జనాభా కలిగిన మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని మహాప్రస్థానం వాహన ఆవశ్యకత గురించి, కుల మతాలకు అతీతంగా ప్రజలందరి సౌకర్యార్ధం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని, అందుకు విశేష కృషిచేసిన ఆర్యవైశ్య సంఘ



నాయకులు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు పసుమర్తి రాంబాబుకు, ప్రస్థాన వాహనదాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ కులమతాలకతీతంగా అందుబాటులో ఉన్న మహాప్రస్థానం వాహనాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, ఆర్యవైశ్య ప్రముఖులు చారుగుండ్ల అచ్యుతరావు, గుర్రం పూర్ణచందర్‌రావు, కొప్పరపు బలరాం, సముద్రాల పుల్లారావు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, చారుగుండ్ల వెంకటేశ్వరరావు, కొప్పరావూరి ఆంజనేయులు, రాచమళ్ళ నాగేశ్వరరావు, గుర్రం శ్రీనివాసరావు, ఇమ్మడి పెద్ద వీరభద్రరావు బ్రదర్స్, కాటేపల్లి రజనీకాంత్, చుండూరు శ్రీనివాసరావు, చారుగుండ్ల సందీప్, నాయకులు ఉబ్బన వెంకటరత్నం, సీహెచ్. కిరణ్, గంధం వీరబాబు, మిట్టపల్లి రాఘవరావు పాల్గొన్నారు.

# సింగరేణి గనుల ప్రైవేటీకరణ విరుద్ధం

*సత్తుపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో లాభాల బాటలో నడస్తున్న సింగరేణి గనులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరశిస్తూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ నుంచి రింగ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణపై సీఎం కేసీఆర్ కక్ష కట్టి లాభాల బాటలో నడుస్తున్న 4 సింగరేణి గనులను ప్రధాని మోడీ ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం విరుద్ధమని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ఆర్టీసీ రింగ్ సెంటర్ వరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు, జేవీఆర్ ఓసీఫిట్ సెక్రటరీ జె. శ్రీరాంమూర్తిల ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు నిరసన మరియు ర్యాలీలో పాల్గొని ఆ ర్టీసీ రింగ్ రోడ్డు వరకు ర్యాలీగా వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయత అనే నినాదాలు చేస్తూ చేసే పనులన్నీ ప్రైవేటీవకరణ వైపు చేస్తున్నారని విమర్శించారు. 15 రోజుల క్రితం రామగుండంలో జరిగిన ప్రధాని పర్యటనలో తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి 51 శాతం, కేంద్ర ప్రభుత్వంకు 41 శాతం ఉన్న బొగ్గు గనులు ఎకువుగా తెలంగాణ ఆధినంలో ఉన్న దృష్ట్యా తామేమీ చేయలేమని చెప్పి నేడు 4 బొగ్గు గనులనుప్రైవేటీకరణ చేయడం పట్ల సింగరేణి కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జేవీఆర్ ఓసీ -3, కోయగూడెం ఓసీ, అదిలాబాద్ జిల్లాలోని శ్రావణపల్లి, రామకృష్ణాపురం ఓసీలను ఆదానీ, అంభానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రధాని మోడీ చూస్తున్నారని ఈ విధానాలను



తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కార్మికులంతా వ్యతిరేకస్తున్నారని జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ జె. శ్రీరాంమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్స్ మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, అనీల్, రఘు, టీఆర్ఎస్ నాయకులు తూమ్మూరు దామోదర్‌రెడ్డి, ఒగ్గు శ్రీనివాస్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు ( ఉప సర్పంచ్), పాలకుర్తి రాజు, సింగరేణి కార్మికులు గపనేని శ్రీనివాస్, మాధవరెడ్డి, రమేష్, రఘువీర్, ఉపేంద్రాచారి, అజ్గర్అలీ తదిరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## దివ్యాంగ విద్యార్థికి వినికిడి యంత్రం అందజేత



*పెనుబల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన పెనుబల్లి పిఎస్ పాఠశాలలో లింగగూడెం గ్రామానికి చెందిన బధిర విద్యార్థి యరగొర్ల నాగచైతన్యకు వినికిడి యంత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు చిత్రలేఖనం, ఆటలు, పాటల పోటీలు నిర్వహించి, పాల్గొన్న విద్యార్థులందరికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎండి బండి నరసింహారావు, పంచాయితీ సెక్రటరి ఎన్వీ. ప్రసాద్, పాఠశాల హెచ్ఎం రామానుజాచార్యులు, ఐఇడి ఉపాధ్యాయులు కొండపల్లి మంజుల, బింధు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర



*కల్లూరు, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

కల్లూరు మండలం, చిన్నకోరుకొండి గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మంజూరైన 14 మంది లబ్ధిదారులకు రూ. 14 లక్షలతో పాటు ఆడబిడ్డలకు పెళ్ళికానుకగా విలువైన చీరను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన స్వంత ఖర్చుతో బహుమానంగా అందజేశారు. నిరుపేదలైన కుటుంబాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం అయిన మొత్తాన్ని ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేక సిఫారుతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 5.50 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే సండ్ర లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యే సండ్రకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో, పూలమాలలతో సత్కరించి, తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ నామ రాధమ్మ, వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, నాయకులు నామ మైసయ్య, షేక్ ఖాదర్, మాడుగుల కరుణాకర్ పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల ప్రత్యేక పూజలో పాల్గొన్న సండ్ర



*కల్లూరు, డిసెంబర్ 03, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి పంచాయితీలోని కిష్టారంలో శనివారం జరిగిన అయ్యప్పస్వాముల ప్రత్యేక పూజా కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అయ్యప్పమాల ధారులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, గ్రామస్తులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి

**-మేము పని చేయం, అధికారులకు సహకరించం -మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్**
**-పని చేసే వారి దగ్గరకు వెళ్ళి సమస్యలు పరిష్కరించుకోండి -ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు తమ గ్రామాల సమస్యలు పరిష్కారం కావాలంటే పని చేసే వారి దగ్గరకు వెళ్ళి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన చెప్పారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు తలలో నాలుక లాగ ఉంటూ జవాబుదారీగా ఉండి ప్రజల మన్ననలను పొందాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ అధికారులు భాద్యతగా ఉండి గౌరవం పెరిగే విధంగా పని చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగం పొందడం దేవుడు ఇచ్చిన కానుకగా అధికారులు భావించాలని చెప్పారు. శనివారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల స్దాయిలో వివిద ప్రభుత్వశాఖల అధికారులతో గత మూడు నెలలుగా మండలంలో సాధించిన ప్రగతి పై ముఖ్యఅతిధిగా విచ్చేసిన స్దానిక సంస్దల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యుత్, పంచాయతీరాజ్, ఎక్సైజ్, మిషన్ భగీరధ, ఫిషరీస్ శాఖల అధికారుల తీరు పై నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేసారు. మండల పరిషత్ సమావేశాలు కేవలం మొక్కుబడిగానే సాగుతున్నాయి తప్ప గ్రామాలలో సమస్యలు పరిష్కారం జరగటం లేదని వారు చెప్పారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో చేసిన పనులకు బిల్లులు రాక, నిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. తమ గ్రామాల సమస్యలు పరిష్కారం జరగకపోతే మేము పనిచేయం, అధికారులకు సహకరించమని ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు సమస్యలు నా దృష్టికి రాలేదు, ఇప్పుడే చెప్పారు కదా, పరిష్కారం చేసి చూపుతానని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రజాప్రతినిధులకు హామీ ఇచ్చారు. నేలకొండపల్లి గ్రామంలోని ఎన్‌సిఎల్ బాలవెలుగు పాఠశాల ప్రభుత్వ గుర్తింపు లేదని, దాని బోర్డును వెంటనే తొలగించాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్దానిక ఎంఇవో రాములును ఆదేశించారు.

ప్రజాప్రతినిధులు 30శాతం, అధికారులు 70శాతం పని చేస్తే వంద శాతం అభివృద్ది పనులు పూర్తి అవుతాయని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కల్సి అభివృద్ది చేయాలని ఆయన చెప్పారు. మీఅందరికి అండగా ఉంటానని ఆయన చెప్పారు. నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, మండల ఏవో ఎస్‌వికే నారాయణరావు, విద్యాశాఖ సిఎంవో రాజశేఖర్, ఎంఇవో రాములు, ఎంపివో శివ, నేలకొండపల్లి, రాజేశ్వరపురం విద్యుత్ ఏఇలు కే.రామారావు, బాలాజీ, ఇరిగేషన్ ఏఇ నరేష్, పిఆర్‌ఏఇ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్సై శంకర్, ఫిషరీస్ అధికారి చాముండేశ్వరీ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, బోదులబండ గ్రామ సర్పంచ్ అనగాని అనిత, అజయ్‌తండా సర్పంచ్ బాణోత్ పార్వతి, నేలకొండపల్లి, కొరట్లగూడెం, ముజ్జగూడెం, చెరువుమాధారం గ్రామాల ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దొసపాటి కల్పన, శీలం వెంకటలక్ష్మీ, రేగూరి వాసవి, మేళ్ళచెరువు అరుణ, కనమర్లపూడి పుష్పలత, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంత, కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించిన కందాళ

*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

రాజేశ్వరపురం గ్రామం నందు ప్రతి శనివారం నిర్వహించనున్న పశువుల సంతను, కూరగాయాల మార్కెట్‌ను శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి శనివారం ప్రారంభించారు. ఉపేందరరెడ్డి మాట్లాడుతూ పశువుల సంత, కూరగాయల మార్కెట్‌ను అభివృద్ధి చేసుకుని తద్వారా చిరువ్యాపారులు ఆర్దికంగా ఎదగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి విజయమ్మ, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ,



నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, మండల టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడుఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి, రాజేశ్వరపురం పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, తన్నీరు కృష్ణమూర్తి,

రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య, ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, మండల టిఆర్‌ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, జటంగి వెంకన్న, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలతో భయబ్రాంతులకు గురౌతున్న ప్రజలు

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త*

తిరుమలాయపాలెం మండలంలో దొంగలు రెచ్చిపోతున్నారు. వరుస దొంగతనాలతో గ్రామాల ప్రజలను భయబ్రాంతులకి గురిచేస్తున్నా పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికే బ్యాంకులు, నివాస గృహాలు,



దేవాలయాలను టార్గెట్ చేస్తూ దొంగల హల్చల్ చేస్తున్న నిఘా వ్యవసనద మిన్నకుండి పోతుంది. మండలంలోని మాదిరిపురం స్టేజి సమీపంలోని ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఇనుపరాడ్లతో తలుపులను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి చోరీ చేసిన సంఘటనను శనివారం ఉదయం కుటుంబ సభ్యులు గుర్తించి స్దానిక పోలీసులకు సమాచారం అంధించారు. స్పందించిన ఎస్సై వరాల శ్రీనివాస్ తన సిబ్బందితో సంఘటనా స్దలానికి చేరుకొని చోరీ సంఘటనను



ప రి శీ లిం చా ర ు.

ఉన్నతాధికారులకు తెలియజేసి క్లూస్ టీంతో వచ్చి వెలిముద్రలను సేకరించారు. బాధితుల కథనం మేరకు.... మాధిరి పురం స్టేజి సమీపంలో నివాసం ఉంటు న్న తాటికొండ రమేష్ వెల్డింగ్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. దైవదర్శనం నిమిత్తం అన్నవరం వెళ్ళగా మరిపెడ బంగ్లాలో ఉన్న తమ్ముడికి సమాచారం ఇవ్వగా ఇంటికొచ్చి చూడగా ప్లాస్టిక్ వర్‌లో ఉన్న రూ. 2లక్షల 50వేలు నగదు, బీరువాలో దాచిపెట్టిన రూ. 20వేల నగదు, 750గ్రాముల వెండి, నాలుగు జతల పట్టీలు, 4వెండి కుంకుమ భరణీలు, 150గ్రాములు వెండి కుందులు, బంగారు చెవిదిద్దలు, బంగారు ఆభరణాలు పోయినట్లు



స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెతినత పోతున్నారు. శుక్రవారం రాత్రి పిండిప్రోలు గ్రామానికి చెందిన మల్లెబోయిన యాదగిరి ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు పాతర్లపాడు స్టేజీలో వదిలినట్లు సమాచారం. ఇప్పటికైనా పోలీసులు దొంగలను గుర్తించి దొంగతనాలు అరికట్టాలని ప్రజుల కోరుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు రాత్రి సమయాల్లో సమాచారం అందిన వెంటనే సంఘటన స్దలాన్ని చేరుకునేందుకు వినోవా వాహనాన్ని అందించిన పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించడం లేదని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.




## రాజేశ్వరపురంలో దివ్యాంగుల విద్యార్ధుల ర్యాలీ



*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని శనివారం రాజేశ్వరపురం గ్రామం నందు భవిత కేంద్రంకు చెందిన ద్వివ్యాంగులైన విద్యార్దులు ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు విద్యార్దులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదు, విద్యాశాఖ సిఎంవో వై.రాజశేఖర్, ఎంఇవో రాములు, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య, ఐఇఆర్‌పి సాంభశివరావు, పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం, ప్రధానోపాధ్యాయులు. విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స.హ.చట్టం అవగాహన కరపత్రాలు పంపిణీ



*నేలకొండపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త:*

సమాచార హక్కు చట్టం పట్ల అవగాహనా, అవినీతి, అక్రమాల పై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు శనివారం నేలకొండపల్లి నందు సమాచార హక్కు ప్రచార వేదిక ప్రజా చైతన్య యాత్ర ప్రతినిధి కోయిని వెంకన్న ఆధ్వర్యంలో కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కార్యకర్తలు పసుమర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పింఛన్ కార్డులు పంపిణీ



*ముదిగొండ,డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

మండలంలోని బోధకాలు వ్యాధిగ్రస్తులుగా ఉన్నటువంటి 24మంది లబ్దిదారులకు శనివారం ముదిగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెన్షన్ కార్డులను ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్ మందారపు వెంకన్న, లక్ష్మీ, వైద్యాధికారిని అరుణాదేవి, జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, ఉప సర్పంచ్ శ్రీనుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో పైపులైన్‌కు మరమ్మత్తు పనులు

*కామేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో పైపులైన్ రిపేర్ పనులను శనివారం నిర్వహించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా పైప్‌లైన్‌కు మరమ్మత్తు పనులను నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే ఆయుధంగా... వైకల్యం అడ్డుకాదు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, డిసెంబర్ 3 - ప్రభాతవార్త:*

ఆత్మ విశ్వాసమే ఆయుధంగా వైకల్యం అడ్డుకాదని వివిధ రంగాల్లో ప్రతిభా వంతులుగా రాణిస్తుండగా అభినందనీయమని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 27వ వార్డులో ఏ పవర్ బస్తీలో 10 లక్షల సింగరేణి సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న దివ్యాంగుల కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి ఆయన దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగుల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులనరు సమన్వయం చేస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపకుండా సహకారం అందిస్తూ వారికి అండగా నిలవాలని



చెప్పారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సింగరేణి సంస్థ స్థలం ఇవ్వడంతో పాటు లక్షలు సీఎస్ఆర్ నిధులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇంకనూ అవసరమైన నిధులను కొత్తగూడెం మున్సిపాలిటీ ఇవ్వడానికి ముందుకు రావడం పట్ల అభినందించారు. ఆదర్శ వివాహాలు చేసుకున్న 9 జంటలకు రూ.9 లక్షలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డీడబ్ల్యూవో వరలక్ష్మీ, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, మున్సిపల్ కమిషనర్ రఘు, కౌన్సిలర్ ప్రసాద్, తహసీల్దార్ రామకృష్ణ, టీవీపీఎస్ అధ్యక్షుడు సతీష్‌లు పాల్గొన్నారు.

# కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రలు

**సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది**

**-సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం**

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్03:*

సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. లాభాలతో నడిచే సింగరేణిని సంస్థను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరం చేసి సర్వ నాశనం చేసేం దుకు చూస్తుందని ఆయన మండి పడ్డారు. స్వరాష్ట్రం సాధించు కున్న తరువాత ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో లేనిటువంటి అనేక హక్కులతోపాటు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సాధించి కార్మిక వర్గానికి అందజేసిన ఘనత, కీర్తి సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. సింగరేణి



సంస్థను చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం కార్మికుల నోట్లో మన్ను కొట్టాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంపై, సింగరేణి సంస్థపై బీజేపీ అక్కసు వెళ్లగక్కుతుందని ఆయన ఆరోపించారు. సింగరేణిని ప్రైవేటు పరం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదదన్నారు. సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సీఎం కేసీఆర్ అనేక సార్లు విజ్ఞప్తి చేసిన కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. బొగ్గు గనుల వేలం నిలిపివేసేవరకు కార్మికుల పక్షాన పోరాడుతామని ఆయన తెలిపారు.

# గిరిజన యువతి,యువకులందరూ పోలీస్ ఉద్యోగాలు సాధించాలి

**-డిడి రమాదేవి**

*భద్రాచలం ప్రభాతవార్త :*

ఐటిడిఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన యువతీ యువకులకు పోలీస్ గ్రౌండ్ శిక్షణ భాగంలో ఐటిడిఏ గిరిజన సంక్షేమ ఉపసంచాల కులరాలు ఆర్.రమాదేవి కాలేజీ గ్రౌండ్‌లో అన్ని విభాగాలు ఈవెంట్స్‌లను పరిశీలించారు. తదుపరి విద్యార్థులతో మమేకమై గిరిజన కుటుంబాలకు చెందిన మీరు సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ ఉద్యోగాలకు మొదటి దశగా ఉత్తీర్ణులైన మీరు తదుపరి ఫిజికల్ టెస్ట్‌కి అర్హత సాధించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని రకాలుగా మీకు పథకాలు అందిస్తున్న కారణంగా



వీ ం కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకోవాలని కోరారు. భద్రాచలం స్థానిక జాగృతి ఆర్థోపెటిక్ హాస్పటల్ డాక్టర్ దేవరాజ్ ద్వారా అందజేశారు. అలాగే ఈ సమావేశంలో పిఈటిసి ప్రిన్సిపాల్ టి.రమణయ్య ప్రసంగిస్తూ గతంలో ఈ యొక్క కోచింగ్ క్యాంప్లో వివిధ రకాల ఉద్యోగాలలో గిరిజన యువతి యువకులు ఉద్యోగాలు సంపాదించి వారి కుటుంబాలకు బాసటగా ఆదర్శంగా నిలిచారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మీరు కూడా రాబోయే ఈవెంట్స్‌లలో ఉత్తీర్ణతలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పీడీలు హరికృష్ణ, వార్డెన్ వెంకటేశ్వర్లు, పీఈటీలు ముత్తయ్య, కృష్ణారావు, మహాలక్ష్మి, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రశంసించిన ఏటిడివో

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యానభ్యసిస్తు ఇటీవల ఇల్లందులో జరిగిలో సైన్స్ ఫెయిర్‌లో జిల్లా ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులను, కిన్నెరసానిలో జరిగిన స్పోర్ట్ మీట్‌లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ఏటిడిఏ ఏటిడివో పీ.నర్సింహారావు అభినందించారు. శనివారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి ప్రతిభ కనపరిచ్చిన ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిణి, విద్యార్థులతో మాట్లాడుతూ .. ఏజెన్సీలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన వివిధ అంశాలలో పాఠశాల పేరు నిలబెట్టిన విద్యార్థులకు సహకరిస్తూ బహుమతులు కొలుచుకోవడానికి అన్ని విధాల ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు లత, పీఈటీ మహాలక్ష్మిను, పాఠశాల హెచ్‌ంను ప్రత్యేకంగా అభనందించారు. ఏజెన్సీలోని విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఐటిడిఏ అన్నివిధాల సహకరిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. డిప్యూటీ వార్డెన్ అరుణకుమారి, ఎఫ్ఎస్‌సీ హెడ్‌మాస్టర్ రామారావు, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555